# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 265 | శనివారం 20-09-2025 | పేజీలు : 12 | వెల-3


## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్సీలు



తెలుగుదేశం పార్టీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్సీలు

కండువా కప్పి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

చేరినవారిలో మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి

టీడీపీ తీర్థం పుచ్చుకున్న కర్రి పద్మశ్రీ

సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం

హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పలువురు ముఖ్య నేతలు

2లో

## చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు:

కేటీఆర్ లోకేశ్‌ను

ఎందుకు కలిశారో

చెప్పాలని నిలదీత

చంద్రబాబును అరెస్టు

చేసినప్పుడు కేటీఆర్

ఎందుకు

స్పందించలేదని ప్రశ్న

హైదరాబాద్‌లో ప్రజలు

రోడ్ల పైకి వస్తే

అణిచివేశారన్న

ముఖ్యమంత్రి

2లో



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

## "అర్బన్ మావోయిస్ట్"... రాహుల్ గాంధీపై ఫడ్నవీస్ ఫైర్

జెన్ జెడ్ యువతను ఉద్దేశించి

రాహుల్ గాంధీ పోస్ట్

రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో

విరుచుకుపడిన దేవేంద్ర ఫడ్నవీస్

రాజ్యాంగంపై, వ్యవస్థలపై

రాహుల్‌కు విశ్వాసం లేదని

ఆరోపణ

ప్రభుత్వాన్ని కూల్చేందుకు

యువతను రెచ్చగొడుతున్నారని

ఫడ్నవీస్ విమర్శ

రాహుల్ సలహాదారులది

కూడా మావోయిస్టు

మనస్తత్వమేనని వ్యాఖ్య

2లో



లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ ఒక 'అర్బన్ మావోయిస్ట్' అని, ఆయనకు దేశ రాజ్యాంగంపై ఏమాత్రం నమ్మకం లేదని సంచలన ఆరోపణలు చేశారు. 'ఓట్ల దొంగతనం' జరుగుతోందని ఆరోపిస్తూ రాహుల్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఈ రాజకీయ



# చంద్రబాబు గారూ... ఇదేం రాక్షసత్వం...

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు

నిరసనకారులపై లాఠీఛార్జ్, అరెస్టులను ఖండించిన జగన్

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఘాటు విమర్శలు

ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా పోరాటం ఆగదని హెచ్చరిక

ఆందోళనల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, విద్యార్థులకు అభినందనలు

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళనలను అణచివేస్తున్నారని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ పార్టీ నాయకులు, విద్యార్థులపై లాఠీఛార్జులు, అరెస్టులు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ,



## గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు

12 ఏళ్లు పైబడిన లారీలకు వర్తింపు.. 15 వేల నుంచి 3 వేలకు.. 5 వేల నుంచి 1500కు వాహన పన్ను సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం.. ఎన్నికల హామీ నెరవేర్చిన చంద్రబాబు

2లో

## హెక్టారుకు రూ.50 వేల సాయం

కష్టాల్లో ఉన్న ఉల్లి రైతుకు కూటమి ప్రభుత్వం అండ

సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం.. మంత్రి అచ్చెన్నాయుడు

వెల్లడి ఇప్పటికే లక్షా 39 వేల క్వింటాళ్ల కొనుగోలు

2లో



వైఎస్ అనిల్ రెడ్డి ఇళ్లు, సంస్థల్లో సిట్ సోదాలు

చెన్నై, హైదరాబాద్‌లో ఏకకాలంలో తనిఖీలు

చెన్నైలో 7 కంపెనీలు, 2 నివాసాలు, హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మరో సంస్థ

కీలక డాక్యుమెంట్లు, ఆధారాలు స్వాధీనం

అనిల్ కంపెనీల ద్వారా లిక్కర్ ముడుపులు విదేశాలకు, వైసీపీ ఎన్నికల ఖర్చుకు తరలింపు

రెండు కంపెనీల్లో 2020 వరకు డైరెక్టర్‌గా ఉన్న జగన్ భార్య భారతి రెడ్డి

ఆఫ్రికాలో మద్యం, మైనింగ్ వ్యాపారాల్లో జగన్‌కు అనిల్ బినామీగా ప్రచారం

స్వయాన పెదనాన్న జార్జిరెడ్డి కుమారుడు



## లిక్కర్ స్కామ్‌లో జగన్ సోదరుడు

పులివెందులలో జన్మించి, చెన్నైలో నివసిస్తూ, ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేసిన అనిల్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు సోదరుడే కాదు అంతకుమించి నమ్మకమైన ఆప్తుడు కూడా. అన్న జగన్ తరఫున ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం మొదలుకొని ఇసుక, లిక్కర్ స్కామ్‌ల్లో ఆయనపై పలు ఆరోపణలున్నాయి. లిక్కర్ స్కామ్‌లో అనిల్ రెడ్డి ప్రమేయంపై సిట్ విచారణలో ఆయన వ్యక్తిగత సహాయకుడు దేవరాజులు ఇచ్చిన సమాచారం చాలా కీలకంగా మారింది. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలానికి(ఏ-33 బాలాజీ గోవిందప్పదీ ఇదే మండలం) చెందిన దేవరాజులు లిక్కర్ కేసులో నిందితులైన మిథున్ రెడ్డి(ఏ-4),

2లో



# భయపెట్టడం కాదు

కాలుష్య సమస్యకు పరిష్కారం కావాలి

నిబంధనలను కఠినంగా అమలు చేస్తే

ఎన్ని ఇండస్ట్రీలు మూతబడిపోతాయో!

ప్లాస్టిక్‌కు బదులు బయో-డీగ్రేడబుల్

వినియోగంపై అవగాహన కల్పించాలి

కాలుష్యంపై రోజంతా చర్చించాలి: పవన్

ప్రాక్టికల్‌గా చూస్తే కాలుష్యం లేకుండా ఒక్క పరిశ్రమ కూడా లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిబంధనలను గట్టిగా అమలు చేస్తే అవి మూతబడిపోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. వాటితో చర్చించి కాలుష్య నియంత్రణ చేసేలా చర్యలు

2లో

## తెలంగాణలో భారత్ ఫ్యూచర్ సిటీ

అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ నగరం..

దేశ భవిష్యత్తు అవసరాలకు తగ్గట్లుగా నిర్మాణం



మొదటి దశలో 30 వేల ఎకరాల్లో 9 జోన్లతో ఏర్పాటు

పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ సదస్సులో సీఎం రేవంత్ వెల్లడి

ప్రపంచ ఆర్థిక సదస్సు అధ్యక్షుడు, న్యూజెర్సీ గవర్నర్, పారిశ్రామికవేత్తలతో చర్చలు

2లో

భారతదేశ భవిష్యత్తు అవసరాలకు తగ్గట్లుగా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అది అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రణాళికాబద్ధమైన అత్యుత్తమ నగరంగా విలసిల్లుతుందన్నారు.

# భయపెట్టడం కాదు

తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. శుక్రవారం కాలుష్య నియంత్రణపై శాసనసభ వేదికగా టీడీపీ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలకు పవన్ ఘాటుగా, సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. "రాంకీ యాజమాన్యానికి ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేసి చర్యలు తీసుకున్నాం.. ఇదొక్కటే కాదు.. ఇలాంటి పరిశ్రమలు వందల్లో ఉన్నాయి. ఒక పరిశ్రమను టార్గెట్ చేసుకుని ఉద్దేశపూర్వకంగా చర్యలు చేపడితే గత ప్రభుత్వంలో మాదిరిగానే ఉంటుంది. ముఖ్యమంత్రి ఉద్దేశం కూడా అది కాదు. రూ.వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చిపెడుతున్న ఆక్వా రంగం నుంచి ఎంత కాలుష్యం వస్తుందో అందరికీ తెలుసు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పారిశ్రామికవేత్తలను భయపెట్టడమా.. లేక వారిని కూర్చోబెట్టి కాలుష్యం వల్ల వాటిల్లుతున్న అనర్థాలను వివరించి.. వారితోనే కాలుష్య నియంత్రణ చేయించడమా అనేది ఆలోచించాలి' అని చెప్పారు.

**తల్లిపాలూ కలుషితమవుతున్నాయ్!** ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు చిరిగిపోయి భూమి, నీరు, గాలిలో కలిసిపోవడం వల్ల.. పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ఎంత ప్రమాదం వాటిల్లుతుందో కూడా అందరికీ తెలుసని పవన్ అన్నారు. 'చివరకు తల్లి పాలు కూడా కలుషితమైపోతున్న పరిస్థితి. అలాగని ఫ్లెక్సీలను పూర్తిగా నిషేధిద్దామంటే.. వాటి తయారీపై ఆధారపడి జీవిస్తున్న వేల కుటుంబాలు రోడ్డున పడిపోతాయి. ప్లాస్టిక్‌కు బదులు బయో-డీగ్రేడబుల్ మెటీరియల్ వినియోగంపై వారికి అవగాహన కల్పించడం ద్వారా మార్పు తీసుకురావాలి. ఇలా చిన్నపాటి ఫ్లెక్సీల విషయంలోనే ఇంతగా ఆలోచించాల్సి వస్తుంటే.. ఇక విస్తృత స్థాయిలో ఉన్న పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ నిబంధనలను కఠినంగా అమలు చేస్తే జరిగే పరిణామాలను ఊహించండి. ప్రాక్టికల్‌గా చూస్తే కాలుష్యం లేకుండా ఒక్క పరిశ్రమ కూడా లేదు. వాటన్నింటిపై నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ఎలాంటి పరిణామాలు ఉత్పన్నమవుతాయనే భయం నాకే కాదు.. ముఖ్యమంత్రికి కూడా ఉంది. దీనిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాలి. అత్యంత ప్రమాదకరమైన ఈ అంశంపై శాసనసభలో ఒక రోజంతా ప్రత్యేకంగా చర్చించాలి. ప్రజలు బాధ్యతారహితంగా ప్లాస్టిక్ వస్తువుల్లో ఇలా తినేసి.. అలా పారేస్తున్నారు. వాటిని నేను, ముఖ్యమంత్రి వచ్చి తీయలేం కదా! ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ప్రజల దైనందిన జీవితంలో అంతరాగేమైపోయింది. రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పర్యావరణాన్ని పరిరక్షించడానికి అవసరమైన నిధులు కూడా మనకు అందుబాటులో లేవు. కాబట్టి ప్రజల్లోనే మార్పు తీసుకురావాలి' అని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రభుత్వ నిబద్ధతను చాటేందుకు రాష్ట్ర సచివాలయం మొత్తాన్ని ప్లాస్టిక్ రహిత జోన్‌గా ప్రకటించామని గుర్తుచేశారు. సభాధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాక ృష?ంరాజు మాట్లాడుతూ..

బ్రాందీ అమ్మకాలకు కూడా ప్లాస్టిక్ సీసాలను వినియోగిస్తున్నారని, వాటిని వ ృథాగా పారేయకుండా తిరిగి ఇస్తే 10 రూపాయలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విధానం కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని చెప్పారు. ఫ్లెక్సీలకు బదులుగా డిజిటల్ బోర్డులను ప్రోత్సహిస్తే బాగుంటుందని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని జనసైనికులకు మీరు (పవన్ కల్యాణ్) పిలుపునిస్తే చాలావరకు కట్టడి చేస్తారని నవ్వుతూ అన్నారు. కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు కూడా ఈ అంశంపై మాట్లాడారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్సీలు

జగన్ నాయకత్వంలోని వైసీపీకి భారీ షాక్ తగిలింది. తాజాగా, ముగ్గురు శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు.అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఎమ్మెల్సీలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చేరికతో శాసనమండలిలో అధికార పార్టీ బలం మరింత పెరిగినట్లయింది. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సునీల్, విజయశ్రీ, పులివర్తి నానితో పాటు ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనురాధ, చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ క ృష?రంగారావు, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఈ ముగ్గురు ఎమ్మెల్సీలలో బల్లి కల్యాణ్ చక్రవర్తి పదవీకాలం 2027 వరకు ఉండగా... మర్రి రాజశేఖర్, పద్మశ్రీ పదవీకాలం 2029 వరకు ఉంది. ఇంతకుముందే వైసీపీ నుంచి జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరడం తెలిసిందే.

### చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు:

ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "లోకేశ్ తమ సోదరుడి వంటి వారని చెప్పే కేటీఆర్, చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించలేదు. పైగా నిరసన తెలిపిన వారిపై చర్యలు తీసుకున్నారు" అని ఆయన విమర్శించారు. తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగానే తాను కేటీఆర్, లోకేశ్ భేటీ విషయాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. "నన్ను, చంద్రబాబును ఒకటేనని ప్రచారం చేస్తున్నారు. అందుకే కేటీఆర్, లోకేశ్ ఎందుకు కలిశారో చెప్పాలని అడిగాను" అని ఆయన వివరించారు. తన వ్యాఖ్యలకు నారా లోకేశ్‌తో ఎలాంటి సంబంధం లేదని, లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# లిక్కర్ స్కామ్‌లో జగన్ సోదరుడు

విజయ సాయిరెడ్డి(ఏ-5), క ృష?మోహన్ రెడ్డి(ఏ-32), ధనుంజయ్ రెడ్డి(ఏ-31), బాలాజీ గోవిందప్ప(ఏ-33)తో తరచూ జరిపిన సంప్రదింపుల వెనుక అనిల్ రెడ్డి పాత్ర ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. దీంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఏకకాలంలో చెన్నై, హైదరాబాద్‌లోని అనిల్ రెడ్డి 8 వ్యాపార సంస్థలు, 2 ఇళ్లలో మొత్తం 10 చోట్ల సిట్ బృందాలు సోదాలు చేపట్టాయి. సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన సోదాలు రాత్రి పొద్దుపోయే దాకా కొనసాగుతూనే ఉన్నాయి. చెన్నైలోని మైలాపూర్ (4), టీ-నగర్ (1), పెరుంగుడి (1), అరక్కు కొట్టై (1) ప్రాంతాల్లోని అనిల్ రెడ్డికి చెందిన 7 కంపెనీలతో పాటు చెన్నైలోని ఆళ్వార్‌పేట, ఇజంబాకంలోని ఆయన నివాసాలపైనా సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఉన్న ఆయన వ్యాపార సంస్థలోనూ సోదాలు చేపట్టారు.

**కీలక డాక్యుమెంట్లు స్వాధీనం** అనిల్ రెడ్డికి చెందిన మొత్తం ఎనిమిది కంపెనీలు షిలోహ్ ఇన్‌ఫ్రా, ఖ్వన్నా ఎగ్జిమ్, షిలోహ్ ఇండస్ట్రీస్, ఫోరెస్ ఇంపెక్స్, ఇండో రాక్స్, వర్క్ ఈజీ స్పేస్, శ్రీ గోవిందరాజ మిల్స్, ట్రాన్సెల్ బయోలాజిక్స్‌లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మరోవైపు చెన్నైలోని రెండు నివాసాల్లో వైసీపీకి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, అభ్యర్థులకు పంపిణీ చేసిన డబ్బుల వివరాలు, సర్వే నివేదికలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. గత వైసీపీ పాలనలో అనిల్ రెడ్డి పాల్పడిన అనేక అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

**జగన్‌కు బినామీ:** చెన్నైలో ఉండే అనిల్ రెడ్డి జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఏపీలో ఇసుక దోపిడీతో వెలుగులోకి వచ్చారు. జేసీకేసీ అనే సంస్థ ద్వారా రాష్ట్రంలోని సంపదను చెన్నై, బెంగళూరుకు తరలించి భారీగా సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2019 నుంచి 2024 వరకూ మద్యం వ్యాపారుల నుంచి తీసుకున్న ముడుపులను వైసీపీ అభ్యర్థులకు పంపిణీ చేశారన్న ఆరోపణలు కూడా అనిల్ రెడ్డిపై ఉన్నాయి. అనిల్ రెడ్డి ఆఫ్రికాలో చేసే మద్యం, మైనింగ్ వ్యాపారాల్లో జగన్‌కు బినామీ అని వైసీపీలో చెబుతుంటారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డి జైలుకు వెళ్లి మధ్యంతర ఎన్నిక అనివార్యమైతే కడప పార్లమెంటు స్థానం నుంచి అనిల్ రెడ్డిని వైసీపీ తరఫున బరిలో దించేందుకు జగన్ సిద్ధమైనట్లు అప్పట్లో వైసీపీలో బలంగా ప్రచారం జరిగింది. 2012లో అక్రమాస్తుల కేసులో జగన్‌ను సీబీఐ అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ రోడ్డులో దిల్ కుషా గెస్ట్ హౌస్ ముందు అర్ధరాత్రి వరకూ విజయమ్మ, షర్మిల, భారతితో పాటు అనిల్ రెడ్డి భార్య రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

**2020 వరకు భారతి డైరెక్టర్**

లిక్కర్ ముడుపులను అనిల్‌కు చెందిన 8 కంపెనీల ద్వారా విదేశీలకు తరలించడంతో పాటు వైసీపీ ఎన్నికల ఖర్చుకు వాడుకున్నట్లు సిట్ తనిఖీల్లో వెల్లడైంది. ఎన్నికల సర్వే ఖర్చుతో పాటు అభ్యర్థులకు పంపిణీ చేసినట్లు సమాచారం. సిట్ సోదాలు చేసిన అనిల్ 8 కంపెనీల్లో 2 కంపెనీలు షిలోహ్ ఇండస్ట్రీస్, ఫోరెస్ ఇంపెక్స్‌లలో 2020 వరకు వైసీపీ అధినేత జగన్ భార్య భారతి డైరెక్టర్‌గా ఉన్నారు. 2019లో జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆమె కొంతకాలం కొనసాగారు. ఆ తర్వాత ఆమె వైదొలిగారు.

## "అర్బన్ మావోయిస్ట్"... రాహుల్ గాంధీపై ఫడ్నవీస్ ఫైర్

దుమారానికి కారణమైంది. ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని ఫడ్నవీస్ అభివరి?ంచారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడిన ఫడ్నవీస్, రాహుల్ గాంధీ తన వ్యాఖ్యల ద్వారా అరాచకాన్ని ప్రేరేపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చివేయాలంటూ జెన్ జెడ్ యువతను రెచ్చగొట్టేలా ఆయన పోస్ట్ ఉందని మండిపడ్డారు. "ఇది ఓట్ల దొంగతనం గురించి కాదు, రాహుల్ గాంధీ మానసిక ?????? గురించి. మన దేశ రాజ్యాంగంపై, అది ఏర్పాటు చేసిన వ్యవస్థలపై ఆయనకు నమ్మకం లేదు. అందుకే వాటిని నిరంతరం తిరస్కరిస్తున్నారు" అని ఫడ్నవీస్ ఘాటుగా వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మావోయిస్టులు మాట్లాడే భాషనే రాహుల్ కూడా మాట్లాడుతున్నారని ఫడ్నవీస్ ఆరోపించారు. "ఈ రోజు ఆయన తనను తాను ఒక అర్బన్ మావోయిస్ట్‌గా నిరూపించుకున్నారు. రాజ్యాంగబద్ధ ప్రభుత్వాన్ని కూలదోయాలని యువతకు పిలుపునిస్తున్నారు. కానీ, ఈ కొత్తతరం భారత యువతకు రాజ్యాంగంపై పూర్తి విశ్వాసం ఉంది. వారు ఇలాంటి మాటలను పట్టించుకోరు" అని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాహుల్ మాత్రమే కాదని, ఆయనకు సలహాలు ఇచ్చే వారికి కూడా ఇలాంటి 'అర్బన్ మావోయిస్ట్' మనస్తత్వమే ఉందని ఫడ్నవీస్ విమర్శించారు. ఈ వివాదానికి మూలం గురువారం సాయంత్రం రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్. "దేశ యువత, విద్యార్థులు, జెన్ జెడ్... మీరే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఓట్ల దొంగతనాన్ని అడ్డుకోవాలి. నేను మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. జై హింద్!" అని రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, 'ఓట్ల దొంగతనం' జరుగుతోందన్న తమ ఆరోపణలకు బలం చేకూర్చేందుకే ఆయన ఈ పిలుపునిచ్చినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## హెక్టారుకు రూ.50 వేల సాయం

ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది ధర పతనమై.. నష్టపోతున్న ఉల్లి రైతులకు సాయం చేయాలని సీఎం చంద్రబాబు నిర?యం తీసుకున్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకూ హెక్టారుకు రూ.50వేల చొప్పున నగదు సాయం అందించాలని నిర?యించారు. దీంతో 24,218 మందికి లబ్ధి చేకూరనుంది. దీనివల్ల ప్రభుత్వంపై రూ.100 కోట్ల అదనపు భారం పడనుంది. ఈ విషయాన్ని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం రాత్రి సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద మీడియాకు వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 45,278 ఎకరాల్లో ఉల్లి సాగైంది. ధర పతనంతో క్వింటా రూ.600మించి పలకలేదు. దీంతో క్వింటా రూ.1,200 చొప్పున సుమారు లక్షా 39 వేల క్వింటాళ్ల ఉల్లిని మార్కెట్ జోక్యం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసింది. కర్నూలు మార్కెట్ యార్డుకు రైతులు తెచ్చిన ఉల్లిని దాదాపు సేకరించింది. కొంత రైతుబజార్లకు, మరికొంత వ్యాపారులకు తరలించి విక్రయించింది. అయితే ఇంకా రైతుల వద్ద కొంత ఉల్లి ఉంది. గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయినందున ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఉల్లి సాగు చేసిన రైతులందరికీ హెక్టారుకు రూ.50వేల చొప్పున ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర?యించినట్లు అచ్చెన్నాయుడు చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న ఉల్లిని మంచి ధర పలికినప్పుడే అమ్ముకోవాలని, ధర లభించే వరకు రైతులు ఓపిక పట్టాలని మంత్రి సూచించారు.

## ఆర్ఆర్ఆర్‌పై 22న కీలక భేటీ

### ఉత్తర భాగం టెండర్లు, దక్షిణ భాగం అలైన్‌మెంట్‌పై స్పష్టత వచ్చే అవకాశం

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)లో కీలక ముందడుగు పడనుంది. ఉత్తరభాగం టెండర్లు, దక్షిణభా గం అలైన్‌మెంట్ ఆమోదానికి సంబంధించిన అంశాలపై స్పష్టత వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. కేంద్రం మంజూరు చేసిన పలు రహదారుల ప్రాజెక్టులపై ఈ నెల 22న కీలక సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరగబోయే సమావేశంలో కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. సమావేశంలో ప్రధానంగా రీజినల్ రింగు రోడ్డు ఉత్త రభాగంలో మిగిలిపోయిన భూ సేకరణ, ఇప్పటికే సేకరించిన భూములకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై చర్చించనున్నారు. ఉత్తర భాగంలో భూ సేకరణ పూర్తయిన వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కోరనుంది. అలాగే, దక్షిణభాగానికి సంబంధించి ఖరారు చేసిన అలైన్‌మెంట్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేయనుంది. కాగా, ఈ సమావేశంలోనే మన్ననూర్-శ్రీశైలం రహదారి, ఫ్యూచర్‌సిటీ-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే అలైన్‌మెంట్లను కేంద్ర అధికారులకు వివరించనుంది. వీటికి అవసరమైన భూ సేకరణ, ఇతర అంశాలపై చర్చించి, ఒక నిర?యం తీసుకోనున్న ట్టు తెలిసింది.



**రోడ్ల అభివ ృద్ధి దిశగా చర్యలు** రాష్ట్రంలోని రహదారులను అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివ ృద్ధి, ఉన్నతీకరణకు చర్యలు తీసుకుంటున్నాం. అదే సమయంలో ఇతర రాష్ట్రాలను కలిపేలా మరిన్ని రోడ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం.ఫ్యూచర్‌సిటీ-అమరావతి, మన్ననూర్-శ్రీశైలం మార్గాలపైనా ప్రత్యేక ద ృష్టి పెట్టాం. హైదరాబాద్-విజయవాడ హైవేను 6వరుసలుగా విస్తరించేందుకు డీపీఆర్ పనులు నడుస్తున్నాయి.

## తెలంగాణలో భారత్ ఫ్యూచర్ సిటీ

శుక్రవారం ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మొదటి దశలో 30 వేల ఎకరాల్లో 9 జోన్లలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, ఏఐ సిటీ, హెల్త్ జోన్, విద్యాజోన్ మొదలైనవి ఇందులో ఉంటాయని చెప్పారు. విమానాశ్రయంతో భారత్ ఫ్యూచర్ సిటీని అనుసంధానం చేస్తామన్నారు. మచిలీపట్నం ఓడరేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను, సమాంతరంగా రైల్వేలైన్ ను మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. సదస్సులో ఆయన ప్రపంచ ఆర్థిక సదస్సు అధ్యక్షుడు బ్రెండే, న్యూజెర్సీ గవర్నర్ మరీ‌తో సహా పలు కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమల యజమానులతో కీలక చర్చలు జరిపి.. వారిని రాష్ట్రంలో పెట్టుబడులకు, అభివ ృద్ధికి తోడ్పాటునందించాల్సిందిగా కోరారు. దేశంలో యువ రాష్ట్రమైన తెలంగాణ సర్వతోముఖాభివ ృద్ధికి విజన్-2047ను రూపొందించామని, 2025 డిసెంబరు 9న తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను వెల్లడిస్తామని అన్నారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అర్బన్‌గా విభజించామని తెలిపారు. కోటి మందికి పైగా నివసించే కోర్ అర్బన్ ఏరియాలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తామని, సెమీ అర్బన్ ఏరియాను మాన్యుఫ్యాక్చర్ రంగానికి కేటాయిస్తామని చెప్పారు.

**ట్రంప్ నిర?యాలతో అమెరికాకే నష్టం..** హైదరాబాద్‌లో ఇప్పటికే 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు పొడిగిస్తామని, మూసీ పరివాహక ప్రాంతాన్ని సబర్మతి తీరంలా మారుస్తామని సీఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని, 2027 నాటికి నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువ ఉండబోతున్నాయని చెప్పారు. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో, వ్యాక్సిన్ల తయారీలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర?యాల వల్ల ఆ దేశానికే నష్టమని తెలిపారు. ట్రంప్ ఒకరోజు మోదీ తన మిత్రుడు అంటారని, మరో రోజు అడ్డగోలుగా సుంకాలు వేస్తారని విమర్శించారు. తెలంగాణలో కూడా ఒక ట్రంప్ ఉండేవారని, ఆయనను ప్రజలు పక్కన పెట్టారని కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. కరువు, వరదలతోపాటు పర్యావరణ సంక్షోభాన్ని తట్టుకునే ఏకైక నగరంగా హైదరాబాద్‌ను రూపొందిస్తామన్నారు.

**న్యూజెర్సీ గవర్నర్‌తో చర్చలు..** తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేస్తున్న ప్రణాళికలకు తాము పూర్తి మద్దతునిస్తామని న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మరీ‌అన్నారు. పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ సదస్సు జరుగుతుండగానే ఆయన రేవంత్‌తో కీలక చర్చలు జరిపారు. సాఫ్ట్‌వేర్, టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, పట్టణ రవాణా, సినిమాలు తదితర రంగాల్లో పరస్పర సహకారం అందించుకునేందుకు వారు నిర?యించుకున్నారు. తెలంగాణ, న్యూజెర్సీ మధ్య ఎన్నో సామీప్యతలు ఉన్నాయని, రెండు రాష్ట్రాలు పెట్టుబడులు పెంచేందుకు, ఉపాధి కల్పనకు పరస్పరం దోహదం చేసుకోవచ్చని చెప్పారు. ఇరు రాష్ట్రాల అధినేతలు తమ వర్తక ప్రతినిధి వర్గాలను పంపాలని నిర?యించుకున్నారు. న్యూజెర్సీ ట్రైన్స్ అథారిటీ ద్వారా హైదరాబాద్ నగర ప్రజా రవాణా రంగానికి మద్దతునిస్తామని, మెట్రో నుంచి ఎంఎంటీఎస్ వరకు తోడ్పడతామని హామీ ఇచ్చారు. కాగా, ప్రిన్స్‌టన్, ఎన్‌జేఐటీ వంటి ఉత్తమ విద్యాసంస్థల క్యాంప్‌సలను తెలంగాణలో నెలకొల్పితే తాము పూర్తి మద్దతిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. ప్రపంచ ఆర్థిక సదస్సు అధ్యక్షుడు బోర్జ్ బ్రెండేతో పీఏఎఫ్ఐ వార్షిక సదస్సులో రేవంత్ ముఖాముఖి చర్చలు జరిపారు. గత ఏడాదిగా తెలంగాణలో అసాధారణ అభివ ృద్ధి జరుగుతోందని, దేశంలో అత్యున్నత విజయాలు సాధించిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని రేవంత్‌తో బ్రెండే అన్నారు. వచ్చే ఏడాది దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరు కావాల్సిందిగా రేవంత్‌ను ఆహ్వానించారు.

**అమెజాన్‌తోపాటు అనేక సంస్థలు..** తెలంగాణలోనే తన వ్యాపార వ్యవహారాలు నిర్వహిస్తున్న అమెజాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిపిన చర్చల్లో మూడు కీలక నిర?యాలను ప్రకటించారు. తెలంగాణకు చెందిన చిన్న, మధ్యతరహా సంస్థల అమ్మకందారులకు తమ ఎగుమతుల ప్లాట్‌ఫారంపై అత్యధిక ప్రోత్సాహం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. తెలంగాణ మహిళా పారిశ్రామికవేత్తలు కళాకార్ ద్వారా తమ ఉత్పత్తులను అమ్మేందుకు వీలు కల్పిస్తామని, గిగ్ వర్కర్లకు వంద రిలాక్సేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## చంద్రబాబు గారూ... ఇదేం రాక్షసత్వం...

వారితో కలిసి వైసీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేత ృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్ లు ఎందుకు చేశారు? గ ృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం? మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణకోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోపాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర?యాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉద్ధ ృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు.

## గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు



వాహనదారులకు శుభవార్త. పాత వాహనాలకు గ్రీన్‌ట్యాక్స్‌ను తగ్గించాలంటూ సవరించిన వాహన పన్ను విధింపు బిల్లును శుక్రవారం అసెంబ్లీ ఆమోదించింది. ఈ బిల్లును రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిప్రకారం 12 ఏళ్లు పైబడిన లారీలకు గ్రీన్‌ట్యాక్స్ తగ్గుతుంది. 10 టన్నుల లారీపై పన్ను రూ.5,000 ఉండగా, దాన్ని రూ.1500కి తగ్గించారు. అలాగే 30 టన్నుల లారీలపై పన్నును రూ.15,000 నుంచి రూ.3,000కి తగ్గించారు. వాహనాలపై వైసీపీ ప్రభుత్వం పెంచిన గ్రీన్‌ట్యాక్స్‌ను తగ్గిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరవేర్చారు. గత ప్రభుత్వం పర్యావరణం పేరుతో పాత వాహనాలపై ఎక్కువ పన్ను వేసిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీలో విమర్శించారు. 2018-19లో గ్రీన్‌ట్యాక్స్ రూ.5 కోట్లు వసూలు కాగా, వైసీపీ హయాంలో రూ.100 కోట్లు వసూలు చేశారని విమర్శించారు. పారిశ్రామిక వివాదాల సవరణ బిల్లు 2019 ఉపసంహరణ బిల్లును, లేబర్ కాంపౌండింగ్ ఆఫ్ అఫెన్సెస్ బిల్లు 2019 ఉపసంహరణ బిల్లును ఆమోదం కోసం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

# ఆదర్శ పాఠశాల తనిఖీ





## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు) సెప్టెంబర్ 19:** నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి శుక్రవారం బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా పాఠశాల ఆవరణంలో ఏర్పడిన వరద ప్రభావ ప్రాంతాన్ని పరిశీలించారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉందన్న విషయాన్ని ఆయన గుర్తించారు. తర్వాత నేరుగా పాఠశాలకు చేరుకున్న డీఈవో ఫార్మేట్ ఎస్ఏ వన్ ఎస్ ఏ 2 కు సంబంధించిన అసెస్మెంట్ పుస్తకాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పదవ తరగతిలో గత సంవత్సరం ఎంత ఉత్తీర?త శాతం వచ్చిందని సంబంధిత ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ నీ ప్రశ్నించారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 94 శాతం ఉత్తీర?త సాధించడం జరిగిందని మొత్తం 92 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తే 87 మంది ఉత్తీరు?లయ్యారని వివరించారు. సప్లమెంటరీ పరీక్షలలో 100% విద్యార్థులు ఉత్తీరు?లయ్యారని డిఈఓ కు వివరించారు. సి గ్రేడ్ డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను మెరుగుపరిచి వారిని ఏ బి గ్రేడ్లకు తీసుకొని వచ్చే విధంగా పాఠశాల సిబ్బంది క ృషి చేయాలని డిఇఓ సూచించారు. రాబోవు సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర?త 100 శాతానికి పెంచే విధంగా కళాశాల సిబ్బంది క ృషి చేయాలని కూడా సూచించారు. విద్యార్థినీ విద్యార్థులతో ప్రత్యేకంగా డీఈవో క్రాసును నిర్వహించారు.

### మధ్యాహ్న భోజనం తనిఖీ

ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ఆహార పదార్థాలను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పరిశీలించారు. వంటశాలలో వండిన పప్పు సాంబారును డీఈఓ స్వయంగా పరిశీలించారు. ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయి అంటూ వంట చేస్తున్న మహిళలను ఆయన మెచ్చుకున్నారు. వంటకు సంబంధించి ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారా అంటూ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఇక ఇక్కడ వంట మనుషులకు ప్రత్యేకంగా వంటగది అంటూ లేదని కెమిస్ట్రీకి సంబంధించిన తరగతిని వంటగదిగా వాడుకుంటూ ఉన్నారని ప్రిన్సిపాల్ డి ఈ ఓ కు వివరించారు. దాదాపు రెండున్నర గంటలు పాఠశాలలో గడిపిన జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అటు ఆదర్శ పాఠశాల సిబ్బందికి వంట చేస్తున్న మహిళలకు ప్రత్యేకంగా కితాబునిచ్చారు.

# విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల సాధనకై నంద్యాల విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో పూరించిన శంఖారావం..




**నంద్యాల ప్రతినిధి :: సెప్టెంబర్ 19 (పల్లె వెలుగు)** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై గత మూడు రోజుల నుంచి విద్యుత్ కార్మికులు నంద్యాల జిల్లా విద్యుత్ జెఎసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీల ప్రదర్శన, భోజన విరామ సమయంలో ధర్నా, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.. దీరెకాలికంగా పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలు తీర్చాలని విద్యుత్ యాజమాన్యం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగిందని విద్యుత్ జేఏసీ నాయకులు మీడియా సమావేశంలో తెలియజేశారు.. ఈ ధర్నాలో ఉమ్మడి కర్నూలు జిల్లా జేఏసీ కన్వీనర్ ఎస్ లక్ష్మి కాంత్ రెడ్డి, నంద్యాల డివిజనల్ చైర్మన్ వి క ృపాకరం, నంద్యాల డివిజన్ కన్వీనర్ నారాయణరెడ్డి, నంద్యాల డివిజన్ కో కన్వీనర్ రామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.–




# ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు అన్నప్రసాద వితరణ అభినందనీయం.

## నంద్యాలలో ఘనంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు .




**పల్లె వెలుగు నంద్యాల.** ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు అన్న ప్రసాద వితరణ ఎంతో పుణ్యమని, ధాత యం. వి. రమణారెడ్డి అభినందనీయులని నూనెపల్లె కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు సగినాల తిమ్మయ్య, నంద్యాల జిల్లా యాదవ మహాసభ నాయకులు గోపాల్ యాదవ్, లయన్స్ క్లబ్ అన్న ప్రసాద వితరణ పర్యవేక్షకులు పెసల శ్రీకాంత్ లు అన్నారు.శు క్రవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ధాత యం. వి. రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేద రోగులకు అన్నప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు మాట్లాడుతూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎంతో మందికి ప్రేరణ అన్నారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, ఆయన పుట్టినరోజు వేడుకలు అభాగ్యుల మధ్య సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం, పేద రోగులకు అన్న ప్రసాద వితరణ చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, బోధనం నంద కుమార్ యాదవ్, చాబోలు లింగమయ్య, శ్రీనివాసరెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ 0ంఓబైరెడ్డి శబరి కార్యాలయంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు.

# మెడికల్ కళాశాలపై నిజాలు మాట్లాడితే అక్రమ అరెస్టులు చేస్తారా.

## ఈరోజు అక్రమ అరెస్టు చేస్తే త్వరలో ప్రజలకు నిజాన్ని చూపిస్తాం. వైసిపి నాయకులు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాలలో వైఎస్ఆర్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం క ృషి చేసి నంద్యాలలో మెడికల్ కళాశాలను నిర్మించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు మెడికల్ కాలేజీ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం చాలా బాధాకరమని వైసిపి నాయకులు పేర్కొంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తెలుగుదేశం నాయకులు మంత్రులు మెడికల్ కాలేజీ లేదంటూ ప్రచారం చేస్తున్నారు. కానీ అక్కడ విద్యార్థులు ఎగ్జామ్ రాస్తున్నారని వారిని డిస్టర్బ్ చేయవద్దని పోలీసులు చెప్పడం జరుగుతున్నది. మంత్రులు ఏమో కాలేజీ లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాలేజీ ఉన్నదని మేము నిరూపిస్తామంటూ ఆక్కడికి వెళ్తుంటే అరెస్టు చేస్తున్నారు. ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మీరు ఎన్ని అక్రమ అరెస్టు చేసిన ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకుంటామని వైసిపి నాయకులు తెలియజేశారు.



# దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలో అక్టోబర్ 3న జరగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శ్రద్ధగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందరరేగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలను మరమ్మత్తు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, పారిశు ద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష?వి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# కర్నూలులో దివంగత హెూంగార్డు కుమారుడికి ఉద్యోగం

## కరుణ్య నియామకం కింద జిల్లా పోలీసు శాఖ ఔదార్యం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సేవలో ఉన్న సమయంల్లో అనారోగ్యంతో మ ృతి చెందిన హెూంగార్డు దాసరి మునిస్వామి (హెచ్.జి. నెం.38) కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ తోడ్పాటు అందించింది. గత మార్చి 25వ తేదీన ఆయన కన్నుమూసిన నేపథ్యంలో, కుమారుడు దాసరి పెద్ద స్వామికి కరుణ్య నియామకం కింద హెూంగార్డు ఉద్యోగాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మంజూరు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సదరన్ రీజియన్ హెూంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ శుక్రవారం నియామక పత్రాన్ని కుటుంబ సభ్యుల చేతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, హెూంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐ జావేద్, జూనియర్ అసిస్టెంట్ మాధవి రాణి తదితరులు పాల్గొన్నారు. పోలీసు వర్గాలు మాట్లాడుతూ విధి నిర్వహణలో హెూంగార్డుల సేవలు విశేషమని, అనను కున్న పరిస్థితుల్లో కుటుంబాలను అండగా నిలబెట్టడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. కరు ణ్య నియామకంతో కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని అధికారులు తెలిపారు.

# ఉపాధి హామీలో లక్ష్యాలు చేరుకోవాలి డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్



**పాణ్యం,సెప్టెంబర్ 19, పల్లె వెలుగు:** మండల కేంద్రం నందు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మధ్యాహ్నం ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకంలో 2025 26 సంవత్సరానికి సంబంధించిన లేబర్ బడ్జెట్ 2.84లక్షల కు 65% మాత్రమే లక్ష్యం సాధించడమైనది,పండ్ల తోటలకు సంబంధించి 110 ఎకరాలకు 82 ఎకరాలు మాత్రమే పూర్తి చేశారని,హౌసింగ్ 90 రోజులకు సంబంధించి లబ్ధిదారులకు స్టేజి వారిగా పేమెంట్లు ఇవ్వాలని,కంపోస్ట్ పిట్స్ సంబంధించి మండలానికి 2140 లక్ష్యం కలిగి ఉన్నారని వాటిలో 296 మాత్రమే అనుమతులు తీసుకున్నారని,100 రోజులకు క్లస్టర్ ఉన్నటువంటి కుటుంబాలను,వంద రోజులు పని చేసేలా చూడాలని.టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఏపీవో శేషన్న,ఈసీ శివారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, ఉమా మహేశ్వరి,శంకర్ నాయక్ మరియు కంప్యూటర్ ఆపరేటర్లు టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన వైష్ణవి



**పాణ్యం,సెప్టెంబర్ 19, పల్లె వెలుగు:** మండల పరిధిలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి వైష?వి సౌత్ జోన్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 18 న నిర్వహించిన జేఎన్టీయూ పరిధిలోని ఏ ఎల్ టి ఎస్ ఇంజనీరింగ్ కళాశాల అనంతపురంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన రెండోవ సంవత్సరం ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థిని వైష?వి అత్యంత ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రా రెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారిని సెంట్రల్ యూనివర్సిటీ చెన్నైలో నిర్వహించే సౌత్ జోన్ జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని వారు తెలిపారు.

# ఎయిడ్స్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి..

## డాక్టర్ నికిత్ న స్రిన్..



**పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవం సందరరేగా ఉరవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కర్నూలు జిల్లా , హ్యూమన్ అండ్ నాచురల్ రిసోర్సెస్ డెవలప్మెంట్ సొసైటీ ( %నాాచీణూ%) హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఇనార్మేషన్ ఎద్యుకేషన్ (%×జుజ%) క్యాంపెయిన్ , %ఎ×ఎ% /ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమ ముఖ్య అతిథి గా %ణతీ% నిఖత్ నస్రీన్ గారు (గైనకాలజిస్ట్) మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది..?, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందులు, ఏపీ ఎస్ ఎ సి ఎస్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 , మాదకద్రవ్యాల వాడకం గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సంస్థ సిబ్బంది నరసింహుడు, ప్రసన్న , %ూజు% శాంతమ్మ, స్వాతి మరియు విద్యార్థిని విద్యార్థులు తో పాటు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు రామ చంద్రా రెడ్డి గారు పాల్గొన్నారు.

# గిరిజన గూడెం లను సందర్శించిన విద్యాశాఖ అధికారులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 19:** నంద్యాల జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎండి ప్రసన్నకుమార్ జిల్లా ప్రణాళిక సహిత విద్యా సమన్వయకర్త ఎస్ జగన్ మోహన్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి 2 శు క్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారాపు రెడ్డి కుంట, గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమలకుంట చెంచుగూడెంలను సందర్శించారు. గిరిజన ఆవాస ప్రాంతాలలో ఉన్న పాఠశాలలను విద్యాశాఖ అధికారులు సందర్శించారు. ఈ రెండు చెంచు గూడెంలలో కేవలం ఒకటి రెండు తరగతులు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని గుర్తించారు. ఐ టి డి ఏ పాఠశాలలు కనీసం 5వ తరగతి వరకు సదుపాయం కల్పించిన ఎడల డ్రాప్ ఓటు సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందని చెంచుగూడెంలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తప్పనిసరిగా జిల్లా అధికారుల ద ృష్టికి తీసుకొని పోతామని విద్యాశాఖ అధికారులు గిరిజనులకు వివరించారు. అనంతరం గూడెంలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఆహారాలను వారు పరిశీలించారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ .



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఐఎస్ ని కలెక్టర్ కార్యాలయం నందు నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# కర్నూలులో డిజిటల్ అరెస్ట్ మోసాలు భీతావహం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి
## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హెచ్చరిక

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** తాజాగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు కర్నూలు జిల్లాలో కలకలం రేపుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే క్షణాల్లో లక్షల రూపాయలు దోచేస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం హితవు పలికారు. ఎస్పీ వివరాల ప్రకారం, దుండగులు తామే పోలీసులు, సీబీఐ మంది అధికారులు లేదా ప్రభుత్వ అధికారి లమని నటిస్తూ వీడియో కాల్స్ చేస్తున్నారు. "మీ పేరు మీద డ్రగ్స్ కేసు నమోదైందని, సిమ్ కార్డు%--%బ్యాంక్ ఖాతా అక్రమ కార్యకలాపాల్లో వాడబడిందని" భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తరువాత వీరే పంపించిన బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు.

**పోలీసు వీడియో కాల్స్ చేయరు** "పోలీసులు ఎప్పుడూ వీడియో లేదా ఆడియో కాల్స్ చేసి అరెస్ట్ గురించి సమాచారం ఇవ్వరు. అసలైన అధికారులు ఎప్పుడూ బ్యాంక్ ఖాతా నంబర్, ఆధార్ లేదా %ూూ% అడగరు" అని ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ మోసగాళ్లు కేసుల్లో సహాయం చేస్తామని నమ్మబలికి, భారీగా డబ్బులు బదిలీ చేయింపజేస్తారని హెచ్చరించారు.

**బాధితుల వేదన** ఇటీవల ఆదోనికి చెందిన ఓ వ్యక్తి వద్దకు వీడియో కాల్ వచ్చింది. తాను %జదీ×% అధికారినని చెప్పిన మోసగాడు, "డ్రగ్స్ కేసు ఎదుర్కొంటున్నారు" అంటూ బెదిరించాడు. కేసు పరిష్కారానికి రూ. 1.25 లక్షలు జమ చేయాలని ఒత్తిడి చేశాడు. భయంతో ఆ వ్యక్తి చెప్పిన ఖాతాకు డబ్బులు బదిలీ చేసి మోసపోయాడు. మరొక ఉదంతంలో, కర్నూలు పట్టణానికి చెందిన గ ృహిణిని ఒకరు పోలీసు అధికారినని చెప్పి కాల్ చేశారు. "మీ బ్యాంక్ అకౌంట్ మిస్‌యూజ్ అయింది" అంటూ ఓ లింక్ షేర్ చేసి, అందులో ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, %ూూ% కోరాడు. భయంతో గ ృహిణి వివరాలు ఇచ్చడంతో ఆమె ఖాతా నుంచి తక్షణమే రూ. 78 వేల రూపాయలు మోసపోయింది.

**ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి** తెలియని వ్యక్తుల కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని, ఇటువంటి సంఘటనలు స్థానిక పోలీస్స్ స్టేషన్‌కి లేదా సైబర్ ల్యాబ్‌కి సమాచారం ఇవ్వాలని



ఎస్పీ విజ్ఞప్తి చేశారు. "సైబర్ నేరంలో డబ్బు పోతే లిఒక గంటలోపేలి 1930 నంబరుకు లేదా వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయాలి. ఆ గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తేనే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఇలాంటి మోసాలకు గుల్ల కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పునరుదౌటించారు.

# బార్ వద్దు - శాంతి కావాలి

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల, సలీం నగర్ లోని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ ( మాకా సర్కిల్) వద్ద బార్ %఑% రెస్టారెంట్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడంపై అభ్యంతరం తెలియజేస్తూ అనుమతి రద్దు చేయవలసినది గా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారిని డిమాండ్ చేస్తూ ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ నందు జుమ్మా నమాజ్ అనంతరం నాలుగు మసీదులకు చెందిన మసీదు పెద్దలు మరియు భక్తులు మాకు బార్ వద్దు శాంతి కావాలి అని నినాదాలు చేస్తూ, ధర్నా చేశారు. ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి ఒక కమిటీని ఎన్నుకున్నారు. ముహమ్మద్ సమీఉల్లా ఖాన్ అధ్యక్షునిగా, షేక్ నూర్ బాషా ఉపాధ్యక్షునిగా, ఎస్ ఎండి అబులైస్ కార్యదర్శిగా, రిజ్వాన్ ఆలం, జాయింట్ సెక్రెటరీగా, హిదాయతుల్లా ఖాన్, కోశాధికారిగా, షేక్ జావీద్ ఉపకోషాధికారిగాను, మౌలానా రహమతుల్లా, మౌలానా అబ్దుల్ రెహమాన్, హాఫీజ్ ఇమ్రాన్, మౌలాన మెహబూబ్ బాద్షా, మౌలానా వలీలుల్లా, పైలట్ గౌస్ పీర్ లు గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ నందు బార్ అండ్ రెస్టారెంట్ కు లైసెన్స్ ఇవ్వడాన్ని వారు గట్టిగా విమర్శించారు. వారు మాట్లాడుతూఈ సర్కిల్ మహానీయ స్వాతంత్ర్య సమరయోధుడు, ఖురాన్ కు వివరణ వ్రాసిన, ఇస్లామిక్ పండితుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరుమీద ఏర్పడిన ఏకైక ప్రదేశం అని, ఆయన పేరు కలిగిన ఈ ప్రదేశంలో పాపాలకన్నింటికీ అమ్మలాంటి వ్యసనం అయిన తాగుడుకు కేంద్రమైన, బార్ కు పర్మిషన్ ఇవ్వడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వడం అవుతుందని, ఇది సముచితం కాదని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక అపార్ట్‌మెంట్లు, మసీదులు, చర్చిలు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, బ్యాంకులు, హోటళ్లు ఉన్నాయనీ, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ రూల్స్ ప్రకారం విద్యాసంస్థలు, ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రుల దగ్గర బార్ లేదా మద్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయరాదనీ అన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొని ఉందనీ, బార్ ఏర్పాటు చేస్తే మద్యపానుల వల్ల గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు, భద్రతా సమస్యలు ఉత్పన్నమవుతాయి అని అన్నారు. మహిళలు, పిల్లలు, వ ృద్ధులు ప్రత్యేకంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ నంద్యాల నగరంలో అత్యంత రద్దీ ప్రదేశం. ఇక్కడి నుంచే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి పట్టణాలకు రాత్రివేళల్లో అనేక బస్సులు బయలుదేరుతాయి. మహిళా ప్రయాణికులు ఇక్కడ ఎక్కువగా వేచి ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో బార్ పెడితే రవాణా రద్దీ, అసౌకర్యం, మహిళల భద్రత సమస్యలు పెరుగుతాయనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ యాక్ట్ 1968 (తదుపరి సవరణలతో) లోని సెక్షన్ 31, 32 ప్రకారం ప్రజా శాంతి భంగం కలిగించే లేదా నీతి విరుద్ధంగా ఉన్న ప్రదేశంలో లైసెన్స్




రద్దు చేయవచ్చని స్పష్టంగా ఉంది. ఏపీ ఎక్సైజ్ రూల్స్ ప్రకారం విద్యాసంస్థలు, ప్రార్థనా స్థలాల దగ్గర బార్ ఏర్పాటు నిషేధం. ఈ ప్రతిపాదిత బార్ ఆ నిబంధనలకు విరుద్ధంగా ఉందని అన్నారు. పై కారణాల వల్ల, తాము 1. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ వద్ద బార్ %఑% రెస్టారెంట్ ఏర్పాటు చేయడానికి ఇచ్చిన అనుమతిని తక్షణమే రద్దు చేయాలి, లేదా

2. ఆ బార్‌ను ఇతర తగిన ప్రాంతానికి మార్చాలి (నివాస ప్రాంతాలు, విద్యాసంస్థలు, ప్రార్థనా స్థలాలకు దూరంగా). భవిష్యత్తులో ఇలాంటి అనుమతులు ఇవ్వేటప్పుడు స్థానిక ప్రజల అభిప్రాయాలు, ప్రజా ప్రయోజనాలు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చింపింగ్ బాసిత్, కార్పెంటర్ మౌలాలి, సర్దార్, ఇక్బాల్ ఇంకా ఇతర మసీదు పెద్దలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అందే వైద్యం, పేద విద్యార్థులకు అందే విద్యను

# ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోం






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 19** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "చలో మెడికల్ కాలేజ్" ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని అడ్డుకోడానికి నిరసన కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి విజయ మనోహరి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ఆలూరు రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బుసినే చంద్రశేఖర్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆలూరు బుసినే చంద్రశేఖర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక , సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో చలో మెడికల్ కాలేజ్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు బుట్టా రేణుక మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా వైద్య విద్య, వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల వరకూ చేరేలా ఆయన నిర?యాత్మకంగా ముందడుగు వేశారని వివరించారు. ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, మిగిలినవి కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని చెప్పారు. ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే, ఐదు నియోజకవర్గాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుంది. ఈ కాలేజీలు పేదల పిల్లలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతోనే ఏర్పాటయ్యాయి ఇలాంటి పేదల కోసం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రస్తుతకూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి "పశువుల దొడ్డి"లా మార్చిందని విమర్శించారు. ప్రజలకు లాభం చేకూర్చాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైవేటీకరణ జీవో పేదలకు విద్య, వైద్యం దూరం చేసే కుట్రేనని అన్నారు. వెంటనే ఆ జీవోను రద్దు చేసి,

ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించాలని డిమాండ్ చేశారు."ప్రజల భవిష్యత్తును దోపిడీకి గురిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలతో కలిసి ప్రతిఘటిస్తాం. రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే, ఈ ప్రైవేటీకరణను రద్దు చేసి పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించేలా మేము ముందడుగు వేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## ఉమ్మడి కర్నూలు జిల్లా లో ఘనంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఉమ్మడి కర్నూలు జిల్లా లో శుక్రవారం రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, కర్నూలు జిల్లా పరిధిలోని ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం, పత్తికొండతో పాటు కర్నూలు నగరంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి అభిమానులు ఆయన పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ జరుపుకున్నారు. కర్నూలు నగరంలో మేముల శ్రీధర్ శెట్టి బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్బంగా వేల మంది మహిళలకు చీరెలు పంపిణి చేసి, అన్నదానం నిర్వహించారు. అలాగే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా. ముస్లిం మైనార్టీ నాయకులు. టిడిపి నాయకులు. బైరెడ్డి అభిమానులు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం చిన్నమ్మ సర్కిల్లోని. గోకారి మయ దర్గాలో. ప్రత్యేక ప్రార్థనలు చేసి. బైరెడ్డి కి ఎల్లవేళలా. ఆయు ఆరోగ్యాలతో తులతూగాలని. అల్లాని ప్రార్థించారు. మైనార్టీ నాయకులు షేక్ బాబ్ జాన్ . పి అబ్దుల్లా .కె. క ృషా?రెడ్డి . సీమ క ృష?, కె.మద్దిలేటి, జమీర్ భాష, . సుహేల్, కురువ మల్లయ్యలు పాల్గొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి, పాములపాడు, జూపాడు బంగ్లా, మిడ్తూరు, పగిడ్యాల, నందికొట్కూరు పట్టణం లో ఆలయాలు, మసీదు, చర్చి లలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాలు , అన్నదానాలు, రక్తదానాలు బైరెడ్డి కోసం చేశారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి వేల మంది మహిళలకు చీరెలు పంపిణి చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు, పాలు పంపిణి, అన్నదానం నిర్వహించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు యం. వి. రమణారెడ్డి అన్నదానం చేశారు. ఇలా బైరెడ్డి అభిమానులు పోటీ పడి సేవా కార్యక్రమాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ ఆకస్మిక మ ృతి
## మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే బుడ్డా దిగ్భ్రాంతి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 19:** నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మ ృతి చెందారు. గత పది రోజులుగా హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో హె మరేజ్ కు సంబంధించి చికిత్స తీసుకుంటూ ఉన్నారు. ఆయన శరీరం ట్రీట్మెంట్ కు సహకరించకపోవడంతో ఈనెల 17న కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మ ృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంజనేయ మ ృతి పట్ల రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వ్యవసాయ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఆంజనేయ తన పనితీరులో మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. కోవెలకుంటలో రెండు సంవత్సరాలు ఉమ్మడి కర్నూలు జిల్లాలో విజిలెన్స్ అధికారి గా మూడు సంవత్సరాల పాటు ప్రక ృతి వ్యవసాయ విభాగంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గాను, ఆత్మకూరులో మూడు సంవత్సరాల పాటు వ్యవసాయ సంచాలకులుగా పనిచేశారు. రెండుసార్లు జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఉత్తమ వ్యవసాయ సహాయ సంచాలకులుగా అవార్డులను అందుకున్నారు. ఆగస్టు 15 నుండి 31 వరకు జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారిగా పని చేశారు. ఈ ఏడాది జూలై నెలలోనే నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. వ్యవసాయ సిబ్బందితోపాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆంజనేయగౌరవంగా వ్యవహ రిస్తూ వచ్చారు. ఆయన మ ృతి చెందారు అనే విషయం తెలిసిన వెంటనే వ్యవసాయ యంత్రాంగం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆత్మకూరు, నంద్యాల, కోవెలకుంట్ల ప్రాంతాలకు చెందిన వ్యవసాయ, ఉద్యాన,మార్కెటింగ్, మార్క్ ఫెడ్ శాఖలకు చెందిన అధికారులు కింది సాయి సిబ్బంది కర్నూలుకు తరలి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో పాటు ఏఈవోలు, ఏ ఏ ఓ లు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ మ ృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి,,,,,
## కాలం చెల్లిన కరెంటు వైరింగ్, స్థానంలో నూతన కరెంటు వైరింగ్ చేపించాలి,,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 19** ఎమ్మిగనూరు పట్టణంలోని సంజీవ్ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ లో నిన్నటి రోజునా అగ్ని ప్రమాదానికి గురికాడంతో ఐదు లక్షల విలువైన మెడిసిన్ కాలి బూడిద అయిందని, తక్షణమే ఈ అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం రోజున సిపిఐ, ఏఐటియుసి బ ృందం అర్బన్ హాస్పిటల్ ను సందర్శించిన,జరిగిన ప్రమాదంపై డాక్టర్ తో మాట్లాడం జరిగిందని %ూ×ుఖజ,ఋ×% నాయకులు తాలూకా అధ్యక్షుడు వీరేష్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడు తెలిపారు.

**ఈ సందరరేగా వారు మాట్లాడుతూ** సంజీవ్ నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనమని , ఆ భవనం ఇప్పటికే పైకప్పు స్థితిలా వ్యవస్థకు చేరి పెచ్చులు ఊడడం జరుగుతుందని, పైగా ఆ భవనానికి ఎలక్ట్రానిక్ వైర్లు మొత్తం కూడా పాడైపోయాయని దీనివల్ల విద్యుత్ షాక్ సర్క్యూట్ మంటలు చెలరేగి ఆస్పత్రిలోని పరికరాలు మందులు ఇతర వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి వారు తెలిపారు. పరిముఖ్యంగా మధ్యాహ్నం సమయం కావడంతో రోగులు లేకపోవడం వైద్యులు సిబ్బంది భోజనానికి వెళ్లడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అయితే ఆసుపత్రి గదిలోని స్టోర్ రూమ్ లో ఉన్న బ్యాండేజ్ దూది, మందులు, ఇతర సామాగ్రి మంటలకు వేగంగా అంటుకోవడంతో ఆసుపత్రిలో ఉన్న పరికరాలు, ఇతర వస్తువులు కాలి బూడిద అయ్యాయని వైద్యాధికారిని శారద జరిగిన సంఘటన నష్టం గురించి సిపిఐ నాయకులకు తెలియజేసింది. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే కాలం చెల్లిన విద్యుత్తు వైర్లను తొలగించి వాటి స్థానంలో నూతన టెక్నాలజీతో కూడుకున్న వైరింగ్ చేయించాలని అదేవిధంగా శిథిలా వ్యవస్థకు చేరిన పైకప్పు తొలగించి మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, మల్లికార్జున గౌడ్, సుంకన్న, నరసింహులు,రవి, నాగరాజు, విషు?, దస్తగిరి, ఆజ్ బాబా,పాల్గొన్నారు



# అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామాలు చేయండి

## వైసిపి ఎమ్మెల్యేల తీరు పై మండిపడ్డ ,,,,, టిడిపి నేత కదిరికోట ఆదెన్న,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 19** ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పును గౌరవించి వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న కోరారు. 8 రోజులు జరిగే అసెంబ్లీ సమావేశాలకు వైసిపి ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంతో... శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలందరూ వెళ్లి తమ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి దీనిని సదా వకాశంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలకు గాను 11 అసెంబ్లీ స్థానాలలో మాత్రమే ప్రజలు మీ మీద నమ్మకంతో ఓట్లు వేసి ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే! అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని మండిపడ్డారు. అధికారం ఉంటేనో, ప్రతిపక్ష హోదా కల్పిస్తేనో అసెంబ్లీకి వెళ్ళతా మన్న ధోరణిలో... మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, అలాంటప్పుడు రాజీనామాలు చేయాలన్నారు. లేనిపక్షంలో వైసిపి ఎమ్మెల్యేలు గన్ మెన్ లను ప్రభుత్వానికి సరెండర్ చేసి జీత భత్యాలను వెనక్కి ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి నేత ృత్వంలో ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ హిట్ కావడంతో... వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా “ఛలో మెడికల్ కాలేజీల” పేరిట ఆందోళన కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలో ప్రజల ద ృష్టిని మరల్చేందుకు వై.యస్. జగన్ “డైవర్ట్ పాలిటిక్స్” కు తెర లేపారని దుయ్యపడ్డారు. ప్రజా తీర్పును గౌరవించి అసెంబ్లీకి వెళ్లకపోతే 40 శాతం ఓట్లు పొందిన వైసిపి వారికి ఓట్లు వేసిన ప్రజల సమస్యలను గాలికి వదిలే సినట్లేనని, వీరు 11 మందే అయినప్పటికీ జగన్ పార్టీకి ఓటేసిన ఒక కోటి ముప్పై రెండు లక్షల ఎనభై నాలుగు వేల నూట ముప్పై నాలుగు (1,32,841,34) మంది ఓటర్లకు శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారనే విషయం మాజీ సీఎం జగన్ మరచి పోవడం చూస్తుంటే రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అయిందన్నారు. శాసనమండలికి వచ్చి శాసనసభకు రాకపోవడం పట్ల వైసీపీ సభ్యుల తీరును



ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరై ఆ సమయంలో ముగ్గురు ముఖ్య మంత్రులు అయిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి, కోణిజేటి రోశయ్య,నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను ఎదుర్కొని ప్రజల పక్షాన ప్రజా గొంతుకను వినిపించిన నారా చంద్రబాబు నాయుడు ను చూసి వైసీపీ నేతలు నేర్చుకోవాలని తెలిపారు. అసెంబ్లీకి వెళ్లకపోవడం అంటే 2024 ఎన్నికల్లో వైసీపీకి ఓటేసిన ఒక కోటి 32 లక్షల మందికి పైగా ఓటర్లకు ద్రోహం చేసినవారిగా మిగిలిపోవడమేనని పేర్కొన్నారు. దీంతో వచ్చే 2029 ఎన్నికల్లో వైసిపి భూస్థాపితం కావడం ఖాయమని పేర్కొన్నారు.

## జిల్లా న్యాయ సేవా అధికార కర్నూలులో న్యాయ సేవలపై పోటీలు ప్రకటించిన జిల్లా న్యాయ సేవా సంస్థ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** “చట్టం ద ృష్టిలో అందరికీ న్యాయ సహాయం” అనే థీమ్‌పై కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి బీ. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గౌరవ రాష్ట్ర న్యాయ సేవా అధికారి సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు శ్రీ జి. కబర్ధి సూచనలతో ఈ పోటీలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

**పోటీలు ఏవంటే?** నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (%చీూూూూా%) ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో భాగంగా లిఫోటోగ్రఫీ, పెయింటింగ్, స్కెచ్‌లు, వీడియోలులి వంటి విభాగాల్లో ప్రతిభను ప్రదర్శించవచ్చని తెలిపారు. న్యాయ వాదులు, ప్యానెల్ న్యాయ వాదులు, ప్యారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థులు, సాధారణ పౌరులు అందరూ ఇందులో పాల్గొనే అవకాశం కలిగినట్లు వివరించారు.

**చివరి తేదీ** పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ రచనలతో కూడిన నామినేషన్లు అక్టోబర్ 3లోగా కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయానికి పంపాలని శేషాద్రి విజ్ఞప్తి చేశారు. ఈ పోటీలు న్యాయంపై అవగాహన పెంపొందించడమే కాక, సామాజిక న్యాయం విస్తరణకు తోడ్పడతాయని జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారులు వెల్లడించారు.

## పేదలు డాక్టర్లు కావడం చంద్రబాబుకు ఇష్టం లేదు

### బడా బాబుల కోసం పీపీపీ విధానం తీసుకొచ్చాడు

### ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి




**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 19** పేదలు డాక్టర్లు కావడం ఇష్టం లేకే బడబాబులకు కోసం పీపీపీ విధానం తీసుకొచ్చాడని ఆదోని మాజీ ఎమ్మెల్యే అన్నాడు శుక్రవారం చలో మెడికల్ కాలేజ్ అనే కార్యక్రమ%శీ దాదాపు 5 నియోజకవర్గాల నుంచి దాదాపు 5వేల మందితో మెడికల్ కాలేజీలను సందర్శించడం జరిగింది మాజీ ఎమ్మెల్యే ఆదోని సాయి ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ పి పి పి విధానం పేదలకు 4, 500 డాక్టర్ల ఉద్యోగ అవకాశాన్ని ప్రైవేట్ పరం చేసే విధంగా ఈ పిపిపి విధానాన్ని తీసుకొచ్చిన చంద్రబాబు పేదలు డాక్టర్లవడం చంద్రబాబు కు ఇష్టం లేదు అందుకే ఖరీదైన బడా బాబులకు కట్టుపెట్టే దానికోసం చంద్రబాబు ఈ విధానాన్ని తీసుకురావడం జరిగింది అన్నారుచంద్రబాబు నాయుడు గారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రేపు మా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ విధానాన్ని రద్దు చేస్తూ పేదలకు ప్రభుత్వపరంగా డాక్టర్లయే అవకాశాన్ని కల్పిస్తూ ముందుకెళ్తామని అన్నారు జగన్మోహన్ రెడ్డి గారు ముందు ఆలోచనతో పేదలందరికి కూడా విద్య వైద్యానికి పెద్ద పీఠ ఏస్తే చంద్రబాబు దాన్ని కాల రాస్తా ఉన్నారు ఏది ఏమైనా ప్రజలందరూ కూడా స్వఛరేదంగా ఈ విధానానికి తిప్పుకొట్టే దానికి అందరూ ముందుండాలని అన్నారు మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గారు మాట్లాడుతూ కళ్ళు ముందు కనబడుతున్న యొక్క విధానాన్ని కళ్ళుండి గుడ్డివాలుగా మాట్లాడతా ఉంటే దయ్యాలు వేదాలు వరి?ంచినట్లు ఉన్నావని ఆమె అన్నారు చంద్రబాబు మనసు మారేవరకు ఉద్యమాలు ఉధ ృతం చేస్తామని రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు ఈరోజు చూస్తా ఉంటే విద్యార్థులందరూ కూడా రోడ్లెక్కి ఈ విధానాన్ని మార్చుకోవాలని చంద్రబాబుకు ఎంత చెప్పినా దున్నపోతు మీద వర్షం పడినట్టు చంద్రబాబు తీరు ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో ఆదోని వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ అధ్యక్షులు బి దేవా సన్నీ జిల్లా యూత్ అధ్యక్షులు శివారెడ్డి యూత్ ఉపాధ్యక్షులు నజీర్ ఆదోని తాలూకా యూత్ అధ్యక్షులు నల్లారెడ్డి ఆదోని టౌను యూత్ అధ్యక్షులు ఆసిఫ్ కౌన్సిలర్ ఫయాజ్ శ్రీ లక్ష్మీ మంజుల లక్ష్మి సోమలింగ ఆరెకల్లో నాగరాజు సోమేశ్ రాయుడు చైర్మన్ లోకేశ్వరి నాగరాజ్ వినోద్ రెడ్డి రామక ృషా?రెడ్డి వెంకటరెడ్డి సందీప్ ప్రతుల్ గంగాధర్ రామక ృష? బాలు రైల్వే ఈరన్న దేవదాసు పాల్గొన్నారు

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కీలక సమీక్ష: రోగుల సేవల్లో నాణ్యత పెంచేందుకు చర్యలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (%++ఎ%) రోగులకు అందించే వైద్య సేవల్లో నాణ్యతను మరింత పెంచేందుకు కీలక నిర?యాలు తీసుకున్నారు. ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ, సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధిపతులతో (%ూణం%) జరిగిన సమీక్షా సమావేశంలో రోగుల సంరక్షణపై ప్రత్యేక ద ృష్టి సారించారు. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

**వైద్య సేవలు-ప్రమాణాల పెంపుదలపై చర్చ** సమావేశంలో ఆసుపత్రి పనితీరుకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా: వైద్య సేవల నాణ్యత: రోగులకు అందుతున్న వైద్య సేవలు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయన్న దానిపై సమీక్షించారు. అత్యవసర విభాగం (%జుఎవతీస్త్రవఅఎం ఔుతీఎ%): దీని పనితీరును మెరుగుపరచడంపై సూచనలు చేశారు సిబ్బంది హాజరు: ఉద్యోగుల క్రమశిక్షణ, సమయపాలనపై ద ృష్టి పెట్టాలని ఆదేశించారు పరిశుభ్రత: ఆసుపత్రి ఆవరణ, వార్డుల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాగ్రి వినియోగం: వైద్య పరికరాల సరైన వాడకం, నిర్వహణపై చర్చించారు.

**రోగులతో మర్యాదపూర్వక ప్రవర్తన** ఆసుపత్రిపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. వైద్య సిబ్బంది రోగులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. “ప్రతి రోగికి సమయానికి, అత్యుత్తమ చికిత్స అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి. ఆసుపత్రి సదుపాయాల వినియోగంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలి” అని ఆయన ఆదేశించారు.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తత** రాబోయే రోజుల్లో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశముందని డాక్టర్ వెంకటేశ్వర్లు అప్రమత్తం చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. అవసరమైన మందులు, పడకలు, పరీక్షా పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత విభాగాధిపతులకు సూచించారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం మరియు అన్ని ప్రధాన విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న పోతుగుంట రమేష్ నాయుడు.




**పల్లె వెలుగు కడప జిల్లా ఒంటిమిట్ట** శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం బోర్డు చైర్మన్ గా నియమితులైన పోతుగుంట రమేష్ నాయుడు మెదటి సారిగా స్వామివారి దర్శించుకున్నారు..ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగని పాపయ్య, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు గాదుల శ్రీనివాసులు, బిజెపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## ఉల్లి ,టమోటా ,పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 19** ఈ ఏడాది అకాల వర్షంతో అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులు పండించిన ఉల్లి, టమోటో, పత్తి రైతులను గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఆదోని మండలము ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆదోని నియోజకవర్గం రైతు సంఘం కార్యదర్శి మదిరి ఎల్లప్ప సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొత్తూరు గంగన్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ 20వ తేదీ జీపు జాత విజయవంతం చేయాలని ఆదోనిసిపిఐ బొడ్డేకల్ఆఫీసు ముందు కరపత్రాలు విడుదల చేశారు మాట్లాడుతూ సెప్టెంబర్ 20వ తేదీన ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య గారు పెరవలి గ్రామం నందు పంటల పరిశీలన జీపును ప్రారంభించెదరు ఆయనతోపాటు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం గారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య గారు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే నాగేంద్రయ్య పంపాన గౌడు రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు. తుగ్గలి పత్తికొండ దేవనకొండ బిల్లేకల్ ఆస్పరి గ్రామాల మీరుగా ఆదోనికి 3 గంటలకు చేరుతుంది కనుక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనిపంట పొలాలను తిరిగి మార్కెట్ కమిటీ చేరుకొని ధరలను పరిశీలన చేపట్టడం జరుగుతుంది ఉల్లి పంటకు క్వింటాలకు 3000 రూపాయలు కొనుగోలు చేయాలని టమోటో కిలోకు 20 రూపాయల ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పత్తి పంటను క్వింటాల్కు 10.000రూపాయల గిట్టుబాట కలిగించాలి ప్రకారం సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గులాబీ పురుగు ద్వారా ఇతర తెగుళ్ల ద్వారా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కందిపప్పు శనగ తదితర పంటలకు ప్రభుత్వము డ్రోన్ల ద్వారా మందు పిచికారి చేయాలని ఈ రౌండ్ లను రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ప్రతి 60 సంవత్సరాల నిన్న రైతుకు నెలకు 10.000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రైతులకు బ్యాంకుల్లో అప్పులను మాఫీ చేయాలని అన్ని అప్పుల మాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు షేక్షావలిమండగిరి శేషప్ప.హుస్సేన్ తదితరులు రైతులుపాల్గొనడం జరిగింది

## ఆదోని రెవెన్యూ డివిజన్ ను ఆదోని జిల్లాగా వెంటనే ప్రకటించాలి

### ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 19** ఆదోనిని వెంటనే జిల్లాగా ప్రకటించాలని విద్యార్థి సంఘ నాయకులు ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ నాయకులు ఉదయం అనంత మంగళ ఆంజనేయ స్వామి గుడి యందు ఆదోని జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో కన్వీనర్ పి.కోదండ, కోకన్వీనర్ వాల్మీకి.దస్తగిరి నాయుడు (బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు) అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదోని రెవెన్యూ డివిజన్ ను ఆదోని జిల్లాగా వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేయడమైనది. ఆదోని జిల్లాగా ఏర్పడితే ఆదోని డివిజన్ ఎంతో అభివ ృద్ధి అవుతుంది విద్య, ఉద్యోగ, వైద్యము, అలాగే పరిశ్రమలు, ప్రాజెక్టులు నూతనంగా ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి, ఈ ప్రాంతంలో వనరుల సమ ృద్ధిగా ఉన్నాయి కావున ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఇప్పుడున్న కూటమి ప్రభుత్వాన్ని కోరడమైనది, కావున ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, (ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, భారతీయ జనతా పార్టీ) కలసి ఆదోని జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, ఇందులో భాగంగా తదుపరి కార్యచరణ కోసము, రౌండ్ టేబుల్ సమావేశముఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో అందరి ఏకాభిప్రాయంతో తీర్మానాలు చేయడం జరిగింది.అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు మంత్రివర్గ ఉప సంఘం కమిటీ గడువు ముగిసే లోపు మెమరాండం ఇవ్వాలి అని తీర్మానం చేయడమైన ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ పార్టీలు మరియు అన్ని రకాల సంస్థలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ గా వెళ్లి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు పట్టణ, మరియు ప్రతి గ్రామంలో సచివాలయ కార్యాలయల్లో వినతి పత్రం ఇవ్వుట నూతనంగా ఏర్పాటు అయ్యే మెడికల్ కాలేజ్ దగ్గర నిన్న జరిగిన సంఘటన,విద్యార్థి సంఘాల ధర్నాలో విద్యార్థులపై పెట్టిన అక్రమంగా కేసులు వెంటనే ఎత్తివేయాలి. ఈ సమావేశంలో ఆదోని జిల్లా సాధన కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే మహిళా ఆరోగ్యం



**మహానంది, పల్లె వెలుగు** మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జగదీష్ చంద్రా రెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ..మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందన్నారు.కుటుంబంలో మహిళ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో అందరికీ తెలిసిందేనని, ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.అనంతరం మహిళలకు బిపి, షుగర్, క్యాన్సర్, టిబి పరీక్షలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, కిశోర బాలికలకు హెచ్బి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో పోషణ్ మా అభియాన్ క్రింద ఆకుకూరలు, కూరగాయలను, అంగన్వాడి కేంద్రంలో దొరికే పౌష్టిక ఆహారాలను ప్రదర్శనగా ఉంచి వాటి వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. అనంతరం వైద్యాధికారులు, నాయకుల చేతుల మీదుగా బాలింతలు, గరిణీలకు పోషకాహార కిట్స్ ను అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ..గరిణీలు, పాలిచ్చే తల్లులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్యాధికారి జి. క ృష?మోహన్ రెడ్డి, ఎం పి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి, టీడీపీ నేతలు గోపవరం సొసైటీ చైర్మన్, గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## 2వ రోజుకు చేరిన నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె.

### ఓటిపి విధానాన్ని రద్దు చేయాలి.

### నేటి నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్) గురువారం ప్రారంభమైంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ నేటి నుండి వరసగా మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కూడా స్టాంప్ వెండర్లు సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్, హబీబ్, నాగలక్ష్మి దేవి, సత్యం, అస్లాం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలపాడు గ్రామంలో పంట సాగులో మెలకులపై రైతులకు అవగాహన సదస్సు...



**చాగలమర్రి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు** చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో శుక్రవారం రసాయనిక ఎరువులు వాడకంపై కలిగే అనర్థాలు.. సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన సదస్సును కంపెనీ అధికారులు నిర్వహించారు. వినూత్న మార్కెట్ సీనియర్ ఏఎస్ఎం మోహన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మోహన్ కుమార్ మాట్లాడుతూ పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎండి ఈ ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



## దోమల నివారణతోనే వ్యాధులు దూరం.... డాక్టర్ బాబు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** దోమల నివారణతోనే వ్యాధులను దూరం చేయవచ్చని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు తెలిపారు. శుక్రవారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ డి బాబు ఆధ్వర్యంలో ఆలమూరు రోడ్డు ఎస్సీ కాలనీ లో తుడుం కొండమ్మ కు జ్వరం రాగ 12. వతేదీన స్థానిక పీహెచ్సీ లో 13. న చికిత్స చేపించుకొన్నారు. 14. న నంద్యాల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అడ్మిట్ అయ్యారు. ఆమెకు పరీక్షలు చేయగా టైఫాయిడ్ మరియు డెంగు అని నిర్ధారణ అయినట్టు ఆయన తెలిపారు. చికిత్స అనంతరం 18. న డిశ్చార్జ్ అయ్యారన్నారు. దీంతో ఆమె నివసించే ఏరియాలోడెంగు నివారణ చర్యలు చేపట్టి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 14 మందికి చికిత్స చెయ్యగా ఒకరికి జ్వరం రాగ వారికి మలేరియా కిట్ పరీక్షించగా నెగటివ్ వచ్చినది. ఏంటి లార్వా మెజర్స్ కాలనీ లో స్ప్రే చేపించడం జరిగినది. చుట్టూ ప్రక్కల 55 ఇండ్ల లో పైరత్రమ్ స్ప్రే జరిపించడం జరిగినది. ఫీవర్ సర్వే నిర్వహించామన్నారు. ఇందులోజ్వరం కేసులు నమోదు కాలేదు అన్నారు. వైద్య శిబిరంలో ఆళ్లగడ్డ సబు యూనిట్ అధికారి శివ చంద్రా రెడ్డి, ఎం పి హెచ్ సి ఓ నాగ ప్రసాద్, సూపర్వైజర్ భూ లక్ష్మి యమ్ యల్ హెచ్ పి నిరీక్షణ ఆశ కార్య కర్తలు పంచాయతీ సెక్రటరీ రామకృష? , గ్రీన్ అంబాసిడర్స్, పారిశుధ్య పనులు చేపట్టినారు. బ్లీచింగ్, సున్నం పౌడర్ ను అపరిశుభ్ర ప్రదేశం లలో చల్లించినారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తనిఖీ నిర్వహించారన్నారు.



## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెండవ రోజు ధర్నా



**రుద్రవరం.పల్లె వెలుగు :**వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రుద్రవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట రెండవ రోజు ధర్నా చేపట్టారు. ఈ సందరరేగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు దేవదానం, ఉపాధ్యక్షులు హుస్సేన్ భాష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి సుధాకర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా పరిష్కరించకుండా పెండింగ్ ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 16 నెలలు గడిచిన వీఆర్ఏలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయలేదన్నారు. తక్షణమే వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని నామిని వీఆర్ఏలకు రెగ్యులర్ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వీఆర్ఏల జీతాలను రూ 21,000 పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు 20 తేదీన ఆర్డీవో కార్యాలయం దగ్గర 22వ తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వీఆర్ఏలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలన్నారు. అనంతరం వీఆర్ఏ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు.

## మహిళల ఆరోగ్యం దేశ సౌభాగ్యం. ....

### డాక్టర్ నాగశ్రీజా రెడ్డి.



**రుద్రవరం.పల్లె వెలుగు :** మహిళలు ఆరోగ్యంగా ఆనందంగా వర్ధిల్లుతుంటే దేశం మరింత శక్తివంతంగా ఎదుగుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం మహిళా వైద్యాధికారి డా.నాగశ్రీజారెడ్డి అన్నారు.శుక్రవారం మందలూరు గ్రామంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం క్రింద మహిళలకు మరియు కిశోర బాలికలకు ప్రత్యేక వైద్యశిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా72 మందికి గరపేతులు 8మంది కిశోర బాలికలు 22మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఆశాలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రవేటికరణ పై ఉద్యమాలు ఉధృతం చేస్తాం

### డెమోక్రసీ స్టూడెంట్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 19** ఈరోజు కర్నూలు జిల్లా డి ఎస్ ఎఫ్ అధ్యక్షులు దానాపురం ఉదయ్ కుమార్ ఏపీలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని అన్నారు. ఈరోజు ఢిల్లీ యూనివర్సిటీ అగ్ర నేతలు డిఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరి మూంతేహ ఫాతిమా, వైస్ ప్రెసిడెంట్ మనీషా, సునీల్ ను ఢిల్లీలో కలిసి ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కళాశాల ప్రైవేటుకరణపై అగ్ర నేతలతో కలిసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.

## టిడిపి కండువా కప్పుకున్న వైసిపి నాయకులు..




**కోసిగి, సెప్టెంబర్ – 19 (పల్లెవెలుగు):** మండలంలో వైసీపీలో కీలకంగా ఉన్న పలువురు నాయకులు మరియు మాజీ సర్పంచ్ గౌల్లా వెంకటేష్, వందగల్ గోవిందు, కురువకృష్టప్ప, కురువ సుబ్బయ్య, హరిజన ఉలిగయ్య, భీమా, మైనర్టీ రజ్జు, కురువ లింగన్న, హరిజన వీరేష్, రాఘవేంద్ర, పల్లెపాడు నరసింహ, వెంకటేష్, ఖాసీం, నబిసాబ్, శంకర్, భూంపల్లి సిద్ధాప్ప, బీరప్ప, హరిజన ఎల్లప్ప, కంకన్న,%ఎ%రామయ్య మరియు 30 కుటుంబాల వైసీపీ శ్రేణులు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష? రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు. మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ కార్యాలయం లో కోసిగి మండలం అర్లబండ కు చెందిన మొత్తం 50 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి మంత్రాలయం సొసైటీ చైర్మన్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున, అయ్యప్ప, చిన్నారయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నిత్యానంద, నారాయణ, పాల్గొన్నారు.

## నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన, పూజలు ఆలయ అధికారులచే వేద పండితులు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం భాద్రపద బహుళ త్రయోదశి,మహాప్రదోషం సందరరేగా విశేష పూజలు జరిగాయి. ముందుగా వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలు వేద మంత్రాలతో పీఠార్చన, గణపతిపూజ, పుణ్యాహవాచనం,అంగపూజ,ద్రవ్యపూజల అనంతరం పంచామృతంతోపాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## చేయి చేయి కలిపి ఆదోని జిల్లాగా సాధించుకుందాం

### ఆదోని జిల్లా సాధన కోసం మార్కెట్ యార్డ్ లో జోరుగా ప్రచారం.

### ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 19** ఆదోని జిల్లా కోసం నూర్ అహ్మద్ నాయకత్వంలో ఆదోని మార్కెట్ యార్డులో జోరుగా ప్రచారం. ఆదోని మర్కెట్ యార్డ్ హమాలి సంఘం నాయకులు గుంటప్ప సోదరులు కాశన్న చేతుల మీదుగా ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కరపత్రం (పాంప్లెట్)విడుదల. ఆదోని జిల్లా పోరులో భాగంగా ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ నాయకత్వంలో రోజు ఆదోని జిల్లా వస్తే ప్రజలకు ఎలాంటి లాభాలు వస్తాయి, ఆదోని జిల్లా ఎలా సాదించుకోవాలి అనే విషయం పై కరపత్రమును హమాలీ సంఘం నాయకులు గుంటప్ప సోదరులు మరో నాయకులు కాశన్న చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగా హమాలీలు మరియు వాల్మీకి వర్గం సమస్యలు కూడా తెలుసుకోవడం జరిగింది. ఈ సందరరేగా కాశన్న మాట్లాడుతూ ఎంతమంది నాయకులు మారినా వాల్మీకులకు అభివృద్ధిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారి ఆత్మ గౌరవానికి అనుగుణంగా సమాజంలో స్థానం కల్పించడంలేదని బాధపడ్డారు. దానికి మాట్లాడుతూ నూర్ అహ్మద్ ఆదోని జిల్లా ఏర్పడితే ఆదోని ప్రాంతంలో భారీ సంఖ్యలో ఉన్న వాల్మీకుల జీవితాలు మెరుగుపడతాయని ఆదోని జిల్లా వాల్మీకులకు స్వర? యుగం వస్తోందని అదేవిధంగా బిసి,దళిత,గిరిజన,మైనార్టీ వర్గాలకు మంచి రోజులు వస్తాయని స్పష్టం చేశారు.అదేవిధంగా వాల్మీకి సామాజిక వర్గాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని వారి ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి వారికి సమాజంలో ఉన్నత స్థానం కల్పించడానికి ప్రభుత్వం వారికి ఎస్టీ హెూదా కల్పించడంతోపాటు విద్య ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు వ్యాపార అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఆ తర్వాత నాయకులు మార్కెట్ యార్డు లో ఉన్నటువంటి వ్యాపారులు,రైతులు,హమాలీలు, గుమాస్తాలకు కరపత్రాలు అందజేస్తూ ఆదోని జిల్లా వస్తే ఎలాంటి లాభాలు ఉంటాయి ఆదోని ప్రాంతం ఎలా బాగుపడుతుంది ,ఆదోని ప్రాంతంలో అందరూ ఎలా సుఖ సంతోషాలతో ఉండబోతున్నారు అనే విషయాన్ని నాయకులు వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదరినుండి మంచి స్పందన రావటం శుభసూచకం. రాబోయే రోజుల్లో ఆదోని జిల్లా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతోందనటంలో సందేహం లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి నాయకులు నరేంద్ర యాదవ్, హాఫీజ్ మరియు రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు బాలు పాల్గొన్నారు.

## మామిడిపల్లి గ్రామంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు.




**సంతకవిటి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 19 పల్లె వెలుగు** పంటల సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని, రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోయి, మానవ , జంతు వాలికి ముప్పు కలిగి పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న అగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సేల్స్ జనరల్ మేనేజర్ ఏ.రవికుమార్ తెలిపారు. విజయనగరం జిల్లా, సంతకవిటి మండలం మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ రైతులకు అవగాహన కల్పించేందుకు "వినూత్న అగ్రో టెక్ ఎల్.ఎల్.పి" " కంపెనీవారు ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందరరేగా జిఎం. రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ క్షేత్రస్థాయిలో రైతులకు రసాయనిక ఎరువుల వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నదని ఆయన వివరించారు. రైతులు పంటలు పండించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను గురించి ఆయన వివరించారు. ఎరువులను ఏ విధంగా వేయాలి, పురుగుమందులు ఏ దశలో వాడాలి అనే అంశాలపై విపులంగా చర్చించారు. అలాగే వ్యయాన్ని తగ్గించుకోవడం, అధిక దిగుబడులు సాధించడం, పంటలను రోగాలు మరియు తెగుళ్ల నుండి రక్షించడం వంటి విషయాలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందరరేగా రైతులు తమ సందేహాలను నిపుణులతో చర్చించుకొని, భవిష్యత్తు సాగులో ఉపయోగపడే విలువైన సూచనలు అందుకున్నారు. ఈ రైతు సదస్సులో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, సేల్స్ ఆఫీసర్ ఎం. పాపారావు , ఎండీ ఈ రామకృష? , ఫీల్డ్ అసిస్టెంట్ కే రవి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



# ఎల్లార్తి హజరత్ షేక్ష వలి, షాషా వలి ఊరసు మహోత్సవం





## ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్, మాజీ మంత్రి కేయి ప్రభాకర్. ఆహ్వానించిన ఈడిగ గోవింద్ గౌడ్ , టిడిపి యువ నాయకులు ఈడిగ రాజేంద్ర గౌడ్ , ఈడిగ భువనేష్ గౌడ్

హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్17 కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఎల్లార్తి గ్రామంలోని సుప్రసిద్ధ హజరత్ షేక్షవలి, షాషా వలి వారి ఊరుసు మహోత్సవం సందర్భంగా ఎల్లార్తి టిడిపి సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్ , టిడిపి యువ నాయకులు ఈడిగ రాజేంద్ర గౌడ్ , ఈడిగ భువనేష్ గౌడ్ గార్ల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మాజీ మంత్రి కేయి ప్రభాకర్ తో కలిసి దర్గాను సందర్శించి పవిత్ర చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రం కరా?టక నుండి వేలాది సంఖ్యలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొనే ఎల్లార్తి ఊరుసులో ఈరోజు తాము పాల్గొనడం ఎంతో సంతోషదయాకమైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి సూచనల మేరకు ఎల్లార్తి నందు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సకల ఏర్పాట్లు చేశామని రాబోయే రోజుల్లో దర్గాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ముస్లింల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో క ృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి సబిహా పర్వీన్, దర్గా కమిటీ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, ఎల్లార్తి టిడిపి నాయకులు వీరన్న గౌడ్ , దిద్ది నాగప్ప , దిద్ది మల్లయ్య , బిజెపి పంపాపతి , కురువ దర్గన్న , సాఫీర్ ఖాన్ , కురువ బందప్ప , మాల లింగప్ప , మల్లయ్య , వన్నూర్ వలి , వాసిమ్ భాష మరియు నంద్యాల టిడిపి నాయకులు సుబ్రీ, అక్బర్, కిరణ్, సైలాబ్, బుగ్గరాముడు, అర్షద్, ఖాజా దేవానగర్, వక్ ేబోర్డు ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





## న్యూడ్ వీడియో కాల్స్ పేరుతో భారీ మోసం, ముగ్గురు అరెస్ట్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలులో న్యూడ్ వీడియో కాల్స్ మరియు భూమి అమ్మకాల పేరుతో ఒక వ్యక్తిని మోసం చేసి సుమారు రూ. 3.8 కోట్లు వసూలు చేసిన కేసులో ముగ్గురిని కర్నూలు టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నిందితుల నుండి రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, మరియు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు, వీటి మొత్తం విలువ రూ. 41.26 లక్షలు. ఈ ముగ్గురిని కోర్టు రిమాండ్‌కు తరలించారు.

**మోసానికి పాల్పడిన నిందితులు**

**అరెస్టయిన నిందితులు:** చిక్కిరి మల్లేశ్, 27 సంవత్సరాలు, కల్వకుర్తి టౌన్, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ పెరుమాళ్ల మేరీ, 26 సంవత్సరాలు, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ మొల్గరి మల్లిక ఏ లిల్లీ, 33 సంవత్సరాలు, ప్రస్తుత నివాసం కల్వకుర్తి, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ

**కేసు వివరాలు** నిందితులు అక్రమంగా డబ్బు సంపాదించాలనే కుట్ర పన్ని, 'సంయుక్తరెడ్డి' పేరుతో ఒక ట్విట్టర్ అకౌంట్ తెరిచారు. ఈ అకౌంట్ ద్వారా న్యూడ్ వీడియో కాల్స్ పేరుతో ప్రజల నుండి డబ్బు వసూలు చేశారు. ఈ ముఠా కర్నూలు టౌన్‌కు చెందిన ఒక వ్యక్తిని కూడా ట్రాప్ చేసి, న్యూడ్ వీడియో కాల్స్ మాట్లాడి, తక్కువ ధరకే విలువైన భూములు అమ్ముతామని నమ్మించారు. బాధితుడిని, అతని కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించి, దశలవారీగా రూ. 3.8 కోట్లు బలవంతంగా వసూలు చేశారు.వసూలు చేసిన డబ్బులో రూ. 41.26 లక్షలతో రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, మరియు బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. మిగిలిన రూ. 3,38,74,000 ముగ్గురూ కలిసి జల్సాలకు ఖర్చు చేసుకున్నారని పోలీసులు తెలిపారు.

**పోలీసుల హెచ్చరిక** ఈ సందర్భంగా, కర్నూలు టూ టౌన్ పోలీసులు ప్రజలను ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు గుర్తుతెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు జరపవద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## అన్యాయం జరిగితే నిర్భయంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి.. జిల్లా ఎస్పీ సునీల్ షరన్



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు అన్యాయం జరిగితే ప్రజలు నిర్భయంగా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని నంద్యాల జిల్లా నూతన ఎస్పీ సునీల్ షేరాన్ అన్నారు.

ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం సాయంత్రం నంద్యాల జిల్లా నూతన ఎస్పి సునీల్ షరాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను, స్టేషన్ ఆవరణను, సిబ్బంది పనితీరును ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సైబర్ క్రైమ్ బారిన పడి ప్రజలు నష్టపోకుండా పోలీసు శాఖ అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా నేరాలు నియంత్రణకు ప్రతిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ సునీల్ శరన్ వివరించారు. అంతకుముందుగా జిల్లా ఎస్పీ సునీల్ శరన్ కు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ సునీల్ శరన్ టౌన్ పోలీస్ స్టేషన్ను కూడా తనిఖీ చేశారు.

## గుండెనొప్పి తో తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతకాయల గోవిందు మృతి,,,,,



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 19 నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చింతకాయల గోవిందు (53)గుండెనొప్పి తో ఆకస్మికంగా మ ృతి చెందారు.మ ృతి చెందిన విషయం తెలుసుకున్న బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ లు మ ృతిదేహానికి నివాళులు అర్పించి కుటుంబం సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు.మ ృతిడికి భార్య ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు.

## జంబు పార్వతమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 19 నందవరం మండలం పూలచింత గ్రామం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జంబు సురేష్ గౌడ్ తల్లి జంబు పార్వతమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందారు ఈ విషయాన్ని తెలుసుకొని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ పూలచింత గ్రామానికి వెళ్లి జంబు పార్వతమ్మ మ ృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్,రాష్ట్ర మేధావుల ఫోరం నాయకులు కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి,పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాథ్,మోనే హర్ష,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మిగనూరు ప్రైవేట్ పాఠశాలలకు ఆకస్మిత తనిఖీలు నిర్వహించిన డీఈవో,,,,,,

### నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి,,,,,,

### చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న,,,,,

### యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 19 ఎమ్మిగనూర్ పట్టణంలో ఉన్న నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు రవీంద్ర భారతి, ముబారక్, శ్రీరామ వంటి ప్రైవేటు పాఠశాలలపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) శ్యాముల్ పాల్ ఆకస్మిక విచారణ చేపట్టారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మొన్న కర్నూల్ లో కీర్తి స్కూల్లో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అదనపు తరగతి గదులకు పర్మిషన్ తీసుకోవాలని అలాగే సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్ ఫైర్ సర్టిఫికెట్ మరియు మున్సిపల్ అనుమతులు కచ్చితంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులకు, వ్యాన్లకు, టాటా ఏసీలు, ఆటోలకు, ఆర్టిఏ డిపార్ట్మెంట్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఆదేశించారు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని వారు ఆదేశించారు అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి పట్టణంలోనే నవోదయ గురుకుల సైనిక్ కోచింగ్ సెంటర్లను సుమారు 20 మంది సిబ్బందితో ఆకస్మిక తనికి చేపట్టి విద్యార్థుల హాజరు విద్యార్థులు మౌలిక సదుపాయాలు గురించి విచారించి కోచింగ్ సెంటర్ల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఉదయ్ శేఖర్ ఖాజా క ృష? రఘు ఆఫ్రిది వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆర్యన్ చందు ప్రేమ్ కుమార్ వీరేష్ ప్రసాద్ మెహబూబ్ భాష పాల్గొన్నారు



## హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి.. ఏఐఎస్ఎఫ్



కోసిగి, సెప్టెంబర్ – 19 (పల్లెవెలుగు): మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మెయిన్ రోడ్ పై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి,వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి,ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి,డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానంలో కొనసాగించి సకాలంలో నోటిఫికేషన్ విడుదల చేయాలి విద్యార్థి సంఘాల నాయకుల విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలి,ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు అసెంబ్లీ సమావేశంలో చర్చించి సమస్యలు పరిష్కారం క ృషి చేయాలని వారు కుటుంబ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్, విజయ్, మనీ, అజయ్,మల్లికార్జున దేవేంద్ర,వీరేంద్ర, క ృష? పాల్గొన్నారు.

## ఆదివారమే మహాలయ అమావాస్య....వారణాసి గోపి శర్మ.



రుద్రవరం. పల్లె వెలుగు: ఆదివారమే మహాలయ అమావాస్య అని శుక్రవారం వారణాసి గోపి శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలయ అమావాస్య శనివారం రాత్రి 12:00 నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు ఉంటుందని కనుక మండలంలోని ఆయా గ్రామాలలోని మహాలయ అమావాస్యను నిర్వహించుకునే ప్రజలందరూ ఆదివారమే మహాలయ అమావాస్యను చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయొద్దు అంటూ వైఎస్ఆర్సి ధర్నా



పల్లె వెలుగు రాయదుర్గం ఇంచార్జ్ ఆంజనేయులు గతంలో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు మెడికల్ కాలేజీ లను నిర్మించడం జరిగింది ఒకటి రెండు చోట్ల నిర్మాణంలో మెడికల్ కాలేజీలు ఉన్నాయి కాకపోతే ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఉష చరణ్ పిలుపుమేరకు పెనుగొండలో నిర్వహించిన ధర్నాలు భాగంగా రాయదుర్గం తాలూకా నుండి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా డి హిరేహాల్ మండలం వైఎస్ఆర్సి యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఒకటిన్నర సంవత్సరం వస్తుంది అయితే వారు ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు చెబుతున్నారు వైయస్సార్ ప్రభుత్వం లో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి ఒకటి రెండు మినహా మిగిలిన కాలేజీలను ప్రారంభించడం జరిగింది. కాకపోతే కూటమి ప్రభుత్వం మాత్రం ఎక్కడ మెడికల్ కాలేజీ లను నిర్మాణం చేయలేదని చెప్పడం విడ్డూరంగా ఉంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాలూకాలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

## యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సన్మానం



దొర్నిపాడు సెప్టెంబర్ 19 పల్లె వెలుగు న్యూస్ మండలకేంద్రం దొర్నిపాడులో ఇటీవల డీఎస్సీలో ప్రతిభ చూపి నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికియాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమాన్నిబత్తుల రాజు, మర్రి బోయిన గుర్రప్ప యాదవ్ ల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు పవన్ కుమార్ ,రాజశేఖర్, వినోదకుమార్, శ్రీనివాసులు, కానిస్టేబుల్ లింగన్నలను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఎంపికైన యువకులు కేకులు కట్ చేసి పదిమందికి పంచారు, యాదవ సంఘం నాయకులు యువకులు మాట్లాడుతూ,అంకిత భావంతో తమ వ ృత్తిని కొనసాగించాలని కోరారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు యువకులు కోరారు

## కొత్తపల్లి మండల సమస్యలు పరిష్కరించాలి. బనవాసి,శివపురం- లింగాపురం వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలి : సిపిఐ(ఎంఎల్)

కొత్తపల్లి,19,సెప్టెంబర్, పల్లెవెలుగు, కొత్తపల్లి మండల వ్యాప్తంగాఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసు గారి నాగార్జున పాల్గొని మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో గత 20 రోజులుగా కురిసిన భారీ తుఫాను వర్షాల కారణంగా రైతులు వేసిన మొక్కజొన్న, పత్తి, మిరప, ఉల్లి తదితర పంటలు భారీగా నష్టపోయాయని తెలిపారు. దీనికి తోడు గుమ్మడాపురం వంటి గ్రామాల్లో అడవి పందులు పొలాల్లో చొరబడి పంటలను నాశనం చేస్తున్నందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.రైతులకు ఎకరాకు రూ.40,000 నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, రైతులు ఖరీఫ్ సీజన్లో తీసుకున్న రెండు లక్షల రూపాయల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, ప్రస్తుత రుణాలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు భూముల పట్టాలు ఇవ్వాలని, ఆత్మకూరు వద్ద బనవాసి వాగు, శివపురం-లింగాపురం మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రతి వర్షాకాలంలో శివపురం అలుగు ,ఆత్మకూరు బనవాసి వాగులు పొంగి పోర్లడంవలన,వంతెనలు నిర్మాణం లేకపోవడం వలన గ్రామాల ప్రజలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు.గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు, ఆత్మకూరు %--% సంగమేశ్వరం రహదారిపై మరమ్మతులు తక్షణమే చేపట్టాలని ,వాగులు వంకలు మీద శాశ్వత పరిష్కారం తో కూడిన వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపల్లి మండలం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు సమస్యలపై ఎంపీ, ఎమ్మెల్యేలు తక్షణమే జోక్యం చేసుకోవాలని, లేకపోతే సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో ఉమా రాణి గారికి ఎంపీడీవో మేరీ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తాలూకా, జిల్లా నాయకులు చేరుకుచెర్ల గాబ్రియేలు, సామన్న, శీలన్న, సుధాకర్ ,మేకల శేఖర్, సోమప్ప,, అబ్దుల్లా ,మహబూబ్ బాషా, బజార్ నాముడు,మహిళ సంఘం నాయకురాలు లక్ష్మిదేవి, ముర్జుజాభి, మల్లమ్మ ం పాల్గొన్నారు.



# ప్రక్షాళన దిశగా జకాతి కాలువ కాలుష్యం.

## కాలనీలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

**శిరివెళ్ళ : పల్లె వెలుగు**–మండల కేంద్రంలోని ప్రధాన డ్రైనేజీ సమస్య అయినటువంటి జకాతి కాలువ కాలుష్యంపై ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్లు శిరివెళ్ళ మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. జకాతి కాలువలో సంవత్సరాల తరబడి పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగిస్తూ మరోవైపు సర్పంచ్ లక్కాకుల చంద్ర ఆధ్వర్యంలో పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈవో అశ్విని కుమార్ తెలిపారు. ఖర్జూరపేట అప్పలాపురం కాలనీ ఎంఎండి ఇస్మాయిల్ మర్కస్ మసీదు పులుకుపేట రంపం మిషన్ ఎస్సీ కాలనీ తదితర ఏరియాలలో డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదారం అడ్డంకులను తొలగిస్తూ మురికి నీటి నిలువలను నిర్మూలిస్తున్నామని అన్నారు. జకాతి కాలువ మరియు కాలువకు ఇరువైపులా సుమారు నాలుగు నుంచి ఐదు అడుగుల విస్తీర?ంలో కాలువ వెంట ఉన్న చెత్తాచెదారం ముళ్ళకంప వంటి వాటిని తొలగించారు. జెసిబి యంత్రం వెళ్లలేని చోట పదిమంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. నిర్దేశించిన పనులను పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నారా లేదా అని పరిశీలించడమే కాకుండా పనులను ఆదేశిస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా ప్రభలకుండా ఉండేందుకు గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ దోమతెరలు వాడుతూ ఆరోగ్య



మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.

# మహిళల ఆరోగ్యం దేశ సౌభాగ్యం.

## డాక్టర్ ఆంజనేయులు



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు-** స్థానిక మండల పరిధిలో మహిళలు ఆరోగ్యంగా ఆనందంగా వర్ధిల్లుతుంటే దేశం మరింత శక్తివంతంగా ఎదుగుతుందని శిరివెళ్ళ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి డా. ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద మహిళలకు మరియు కిశోర బాలికలకు ప్రత్యేక వైద్యశిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందికి గరపేతులు, కిశోర బాలికలు వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. నోటి క్యాన్సరు, బ్రెస్టురీక్ష, గరాశేయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రవి కిషోర్ ఏఎన్ఎం. చెన్నమ్మ, బాలనాగమ్మ, అంగన్వాడీ టీచర్లు కళావతి, సునందిని,ఆశాలు ఆదిలక్ష్మి, కుమారి, హసీనా, మహాలక్ష్మి, అరుణకుమారిపాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకు మాత్రమే కాదు దేశానికే ఆదర్శం





## భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలో మండల విద్యా వనరుల కేంద్రంలో కీ.శే. ఊరుగొండ రాధాదేవి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మన భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి, తత్త్వవేత్త, రాజకీయ నాయకుడు, భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష?న్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ ఉపాధ్యాయులకు మాత్రమే కాదు,దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. విద్య అనేది కేవలం పాఠశాలలోనే మాత్రమే కాదు, మన జీవన విధానంలోనూ, నైతిక విలువలలోనూ ప్రతిబింబించాలన్నారు. ఉపాధ్యాయులు దేశ నిర్మాణ శిల్పులని, ప్రతి విద్యార్థి జీవితాన్ని మలచే వారే ఉపాధ్యాయులని ఎమ్మెల్యే అన్నారు. వారు బలపడితేనే సమాజం బలపడుతుందన్నారు.

**ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పదు**

**– ఎమ్మెల్యే జీఎస్సార్..** ప్రతీ ఒక్క ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన మండల విద్యాశాఖాధికారి ఊరుగొండ ఉప్పలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్క ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, విరమణ అనంతరం వారి శేషజీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. వృత్తి పట్ల గౌరవం, అంకితభావం, సచ్చీలత కలిగిన ఆదర్శ వ్యక్తి ఉప్పలయ్య అని ఎమ్మెల్యే అన్నారు. వీరు ఈరోజు ఉద్యోగ విరమణ పొందడం తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు బాధాకరం అని ఎమ్మెల్యే అన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

## కరస్పాండెంట్ మల్లెల శీను..





**మహానంది, పల్లె వెలుగు** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుదాం అని కరస్పాండెంట్ మల్లెల శీను పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని శివరామకృష? పాఠశాల ఆవరణలో విద్యార్థుకు మొక్కలను ఏక్ పెడ్ ఆప్కే మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మొక్కల ఎదుగుద, వాటి సంరక్షణ, తదితర వివరాలను గ్రీన్ పాస్పోర్టులో నమోదు చేయాలని సూచించారు. స్వఛ్ఛమైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, అసైన్డ్ భూముల విచారణ, భూ భారతి, 22-ఏ తదితర కీలక అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా దరఖాస్తుల స్థితిని తెలుసుకున్న కలెక్టర్ దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలంటే అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆదారంగా క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ రికార్డుల ప్రామాణికతను నిర్ధారిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, అవసరమైన సందరాల్లో సంబంధిత అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# ప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

## రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల సంగం కార్యాలయం నుండిస్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర? అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్టస్థాయి జూడో పోటీలకు ఎంపికైన

## పాఠశాల ప్రధానోపాధ్యాయు లు గోవిందరాజు.



**శిరివెళ్ళ : పల్లె వెలుగు**–విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళ అండర్ 14 విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న రసూల్ బి అండర్ 17 బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థినిలు రేష్మ,ఎఫ్సిబా అండర్ 17 బాలుర విభాగంలో 10వ తరగతి విద్యార్థి రిహాన్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద రాజు తెలియజేశారు వీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి తెలియజేశారు

# గౌడన్నలకు ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి కాటమయ్య రక్షణ కిట్లు

## – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** గౌడన్నలు తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే సమయంలో వారికి ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి కాటమయ్య రక్షణ కిట్లను తప్పనిసరిగా వినియోగించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి మండలం ఎస్.ఎం కొత్తపల్లి గ్రామ శివారు సోలిపేట తాటి వనంలో జిల్లా బీసీ సంక్షేమ మరియు ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షణ కిట్లను అందించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కిట్లు అందుకున్న వారితో ఎమ్మెల్యే గ్రూపు ఫోటో దిగారు.



# మతసామరస్యానికి నిలయంగా ప్రవక్త బోధనలు మనల్ని ఐక్యతవైపు నడిపిస్తాయి

## – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** శాంతి,మతసామరస్యానికి నిలయంగా ప్రవక్త బోధనలు మనల్ని ఐక్యతవైపు నడిపిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రాజీవ్ నగర్ లోని జామా మసీదు నుండి స్థానిక అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ముస్లింల ల ర్యాలీలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ముస్లింలతో కలిసి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీశారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధనలు శాంతి, సహనం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ఆయన సందేశాలు మతసామరస్యానికి మార్గదర్శకమన్నారు. మనం సమాజంగా ఐక్యతతో ముందుకు సాగాలంటే, ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ రోజు మనం మతం అనే పేరుతో విడిపోతున్న సందరాల్లో, ప్రవక్త బోధనలు మనల్ని మళ్ళీ ఒక్కటిగా చేసే పునాది కావాలనుకున్నారు.



# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్ జేయు నేతలు..



**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని సెగ్గంపల్లి గ్రామానికి చెందిన ఆకుదారి సమ్మక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, మృతురాలు కుటుంబాన్ని శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యుజెఐ) నేతలు పరామర్శించారు. మృతురాలు కుమారుడు, జర్నలిస్టు ఆకుదారి సత్యనారాయణను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్.జే.యూ రాష్ట్ర జాయింట్ సెక్రటరి, తడుక సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కడపాక రవి, జిల్లా సంయుక్త కార్యదర్శి మారపెల్లి చంద్రమౌళి, క్యాతం మహేందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 19, పల్లె వెలుగు** అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధ్యాయ వ ృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టి. ఎల్. ఎం. మేళాకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... విద్యార్థుల భవితవ్యాన్ని బంగారుమయం చేసి, వారి జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత గల వ ృత్తి ఉపాధ్యాయ వ ృత్తి అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులలో దినసరి కూలీలు, ఉద్యోగులు, అనేక రంగాలలో పనిచేస్తున్న వారు ఉంటారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. పిల్లల అవసరాలు తీర్చి ఏకాగ్రతతో చదువుకునేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో చదవడం, రాయడం, మాట్లాడడం తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలని తెలిపారు. సాధారణ విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల పిల్లలలో అభ్యసన నైపుణ్యాలు మెరుగ్గా ఉంటాయని, ఇదే స్థాయిలో విద్యార్థులందరిలో పఠన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ఇతర ప్రాంతాలలో స్థిరపడి చదువు నేర్పించేందుకు క ృషి చేస్తూ ఉంటారని తెలిపారు. మానవ జీవితంలో విద్యకు అంతటి ప్రాముఖ్యత ఉంటుందని, చిన్నపిల్లలు ఏ విషయాన్నైనా త్వరగా నేర్చుకుంటారని అన్నారు. కొంత మంది చదువు లేని తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉన్నత విద్యను అందించేందుకు శ్రమిస్తుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించి ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య, అభ్యాసన ప్రమాణాలను మెరుగు పరచడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు ఆవశ్యకతను తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు సమర్పిస్తే సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో వంటశాల, భోజనశాల, ఇతర సదుపాయాలు కల్పించేందుకు క ృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నూతనంగా 270 మంది ఉపాధ్యాయులను నియమించి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రతి రోజు క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా క ృషి చేయాలని తెలిపారు. చదివితే కలిగే ప్రయోజనాలు ఆలస్యంగా తెలుస్తాయని, ఉపాధ్యాయులు లర్నింగ్, టీచింగ్ పద్ధతులను విద్యార్థులకు అర్థమయ్యేలా పాటించాలని తెలిపారు. పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారని, పిల్లలలో చదువుపై ఆసక్తి కలిగేలా కథలు, ఇతర అంశాల రూపంలో ఆకర్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు ద ృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.




**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 19, పల్లె వెలుగు** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, విధులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిరీ?త గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. వెంకటాపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ పై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే జిఎస్ఆర్





**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి పోలీసు, రెవెన్యూ, టీజిఎండీసీ, గ ృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తప్పుడు పత్రాల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేపట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పటిష‘ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కట్టడాలకు ఇసుక ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థల కోసం ఇసుక రవాణా కు టీ.ఎస్.ఎం.ఐ.డి.సి ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇసుకతో పాటు మట్టికి కూడా అనుమతులు ఇవ్వాలని నియోజకవర్గంలో పరిశ్రమల నిర్మాణానికి సైతం ఇసుక ఉచితంగా అందించాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. శాయంపేట మండలం నుండి స్థానిక పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతితో ఉచితంగా పొందాలన్నారు. రాజకీయ పలుకుబడులు, ఒత్తిడులు ఎన్ని ఉన్న ఖచ్చితంగా అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దార్లు అక్రమ ఇసుక దంపులను సీజ్ చేసి జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చి వేలం వేయాలని అన్నారు. వర్షాకాలం ద ృష్టిలో ఉంచుకొని ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వం కేటాయించిన ధర ప్రకారం మాత్రమే అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకంగా పంచాయతీ సెక్రటరీలకు రశీదు పుస్తకాలు ఈ నెల 25 వ తేదీ వరకు పంపిణీ చేయాలని మండలాలలో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం పటిష‘ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇసుక రవాణా 24 తేదీ నుండి ఇసుక రవాణా కు కూపన్లు అందిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాను, ఇసుక డంపులపై కచ్చితంగా కేసుకు నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ సెక్రెటరీలు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ఎంపిడిఓలకు బాధ్యత అప్పగిస్తామని తెలిపారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలకు వరకు ఉచిత రవాణా కు అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, రవాణా శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేపడితే కట్టిన చర్యలు తీసుకుంటామని అవగాహనకు దండోరా వేయాలని అన్నారు. ఇసుక డంపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో వేలం జరగాలని సూచించారు. యూరియా అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఎడి జయరాజ్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలిస్తున్న ఏఈ

## తక్షణమే రోడ్డు మనమ్మతు పనులు ప్రారంభించాలని కోరిన బిజెపి నాయకులు.



**వెల్దండ ,సెప్టెంబర్ ,19, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో దొంగ రోడ్డు నుంచి కుట్ర గ్రామం వరకు రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతల మయంగా మారడంతో ఇటీవల కొట్ర గ్రామ బిజెపి నాయకులు తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కాగా శుక్రవారం రోజు పంచాయతీరాజ్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి గుంతల మయమైన రహదారిని పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్తానని ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూలూరి బాలస్వామి, గ్రామస్తులు లాల్ ప్రసాద్, పరమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 19, పల్లె వెలుగు** శ్రీరాంపూర్ ప్రాంతం వాటర్ ట్యాంక్ ఏరియా 9వ వార్డు అధ్యక్షుడు గడ్డల మధుసూదన్ ఆధ్వర్యంలో పోచమ్మ గుడి ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఈ ప్రాంత మహిళల కొరకు బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, పోచమ్మ గుడి ఆవరణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, మహిళలు భక్తితో పాల్గొనే బతుకమ్మ వేడుకలకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బతుకమ్మ తల్లి పూజలో భాగంగా శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగాభూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ఆళ్లగడ్డ వైసీపీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నాయకులు మరియు అభిమానుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. గర్భిణీ స్త్రీలు, తలసేమియా చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఇప్పుడు సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు అందజేస్తున్నట్లు భూమా కిషోర్ రెడ్డి తెలిపారు.

## 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి.

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 19, పల్లె వెలుగు** 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ..... 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీక ృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ-లో 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని తెలిపారు .కేటగిరీ సి లో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి- 2002లో పేరు లేదు, 2004 తరువాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ....** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పిల్లలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 19, పల్లె వెలుగు** సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అక్టోబర్ 16వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణులు తమ వివరాలు నమోదు చేసుకుని, సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు వారి ఇండ్లలోని మగవారికి పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో అందించాలని తెలిపారు. సూపర్ వైజర్లు తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, మూత్రశాలలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోషణ మాసం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్, సి. డి. పి. ఓ. విజయ, రజిత, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌజన్య, జిల్లా ప్రాజెక్టు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు లేక బ్రతుకులు ఆగం.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 19, పల్లె వెలుగు** శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఉపరితలగని సిఆర్ఆర్, ఉదయ్ కంపెనీలో గడచిన నాలుగు నెలల నుండి జీతాలు లేక మా బతుకులు ఆగమవుతున్నాయని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భూ నిర్వాసితులు, సుమారు 600 మంది కాంట్రాక్టు కార్మికులు ప్రాజెక్టు ఆఫీసు వద్ద సంస్థకు సంబంధించిన డంపర్లను అడ్డుకొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత నాలుగు నెలల నుండి పనులు చేయించుకొని జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇదే ఓపెన్ కాస్ట్ లో పనిచేసే మిగతా కార్మికులు జీతాలు, బోనసులు తీసుకుంటుంటే, మాకు కనీసం జీతాలు చెల్లించకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని మండిపడ్డారు. జీతాల కోసం రోజుల తరబడి జిఎం, పిఓ ఆఫీసుల చుట్టూ పిచ్చివాళ్ళలా తిరుగుతుంటే ఇక్కడున్న మేనేజర్, యాజమాన్యాలు మా సమస్యను పట్టించుకోలేదని ఆవేదన చెందారు. యాజమాన్యాలు మా జీతాలను భిక్షంగా భావిస్తున్నాయని, కానీ జీతం అనేది మా కష్టానికి చెందిన హక్కు అని ఉదాటించారు. మేము ఇక్కడ సంస్థకు భూములు ఇస్తేనే ఓబి మట్టి వెలికితీత, బొగ్గు తీస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కళ్ళు తెరుచుకొని జీతాలను సెటిల్మెంట్ చేయాలని, కాంట్రాక్టర్లతో సంబంధం లేకుండా నేరుగా జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించేంత వరకు ఎన్ని నిర్బంధాలు, కేసులు పెట్టిన పోరాటాలు ఆపమని హెచ్చరించారు.

## ఘనంగా జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** లక్ష్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ విజయ అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. గణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్లలో అమానవీయ ఘటన

### గిరిజన మహిళ మృతదేహాన్ని అడవిలో వదిలేసి వెళ్లిన 108 అంబులెన్స్ సిబ్బంది



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు ) :** నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ, మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో 10 రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందిన మండ్లి గురువమ్మ(29) అనే గిరిజన మహిళ 108 అంబులెన్సులో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తూ, పరహాబాద్ చౌరస్తా వద్ద వదిలి వెళ్లిన సిబ్బంది అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని వాపోతున్న బాధితులు

## పండక్కి ఊరెళ్తున్నారా? ఈ జాగ్రత్తలు మీకోసమే..!

### ఎస్సై రేఖ అశోక్ కుమార్




**భూపాలపల్లి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు ప్రతినిధి:** పండగల వేళ ఇళ్లలో దొంగతనాల నివారణకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. దసరా పండగ సందర్భంగా ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారం, వెండి ఆభరణాలు, డబ్బును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని గణపురం ఎస్సై రేఖ అశోక్ కుమార్ తెలిపారు. ఇంటికి వచ్చి వెళ్లే దారులు, ఇంటి లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, బయటకు వెళ్లే విషయాలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయొద్దని సూచించారు. ఈ మేరకు ప్రజలకు గణపురం ఎస్సై రేఖ అశోక్ కుమార్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

**ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిది..** సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ ఏర్పాటు చేసుకోవడం మంచింది.మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉన్న తాళం అమర్చుకోవడం ఉత్తమం.ఇంటికి తాళం వేసి ఊరు వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళ్లాలి.మీ కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా డయల్ 100కు ఫోన్ చేయాలి.మీ వాహనాలను మీ ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళం వేయడంతో పాటు వీలైతే చక్రాలకు చైన్లతో కూడా లాక్ వేయడం మంచిది.నమ్మకమైన వాచ్‌మెన్లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలి.మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు చూసుకోవాలి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు దినపత్రికలు, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూసుకోవాలి. వాటిని కూడా గమనించి చోరీలకు పాల్పడే అవకాశముంది.మెయిన్ డోర్‌కు తాళం వేసినప్పటికీ అవి కనిపించకుండా కర్టెన్లతో కవర్ చేయడం మంచిదిబయటకు వెళ్లినప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసి ఉంచడం మంచిది.మీ ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం ఉత్తమం.ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకుని డీవీఆర్ కనపించకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఉంచాలి.అల్మారాకు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా, చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మారాపై, డ్రెస్సింగ్ టేబుల్‌లో, కప్ బోర్డుల్లో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో ఉంచడం మంచిది.సాధారణంగా బంగారం, వెండి ఆభరణాలు ధరించి ఫంక్షన్లు, దర్శనాలు, దేవాలయాలకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్థానిక కుటుంబాలు స్వఛ్ఛందంగా కమిటీలు వేసుకోవాలి.మీకు ఎవరి మీదైనా అనుమానం వస్తే 100 టోల్‌ఫ్రీ నంబరుకు డయల్ చేయాలని పోలీసులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వాలి

### బి ఆర్ ఎస్ మండల నాయకులు అశోక్



**వెల్దండ సెప్టెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం రోజు చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే .అశోక్ తన చిన్న కూతురుకు జ్వరం వచ్చిందని ఆసుపత్రికి తీసుకెళ్ళగా ప్రధాన వైద్యుడు రోగిని టెంపరేచర్ ఉందో లేదో చూడలేదని, క నీసం స్టెతస్కోప్ పరికరంతో హార్ట్ బీట్ కూడా చూడలేదని ఏమి చూడకుండా కనీసం బీపీ కూడా పరీక్షించకుండా మెడిసిన్స్ రాయడం ఏమిటని అశోక్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పరీక్షలు చేయని డాక్టర్ కి ఆ పరికరాలు ఎందుకని , ఇంత పెద్ద ఆసుపత్రులు ఎందుకు ఉన్నట్ట ని పేదలకు వైద్యం అంటే అంత అలుసు ఎందుకని , రోగుల ప్రాణాలతో చెలగాటమాడకుండా సరైన వైద్యం అందించాలని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ తరఫున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఉయ్యాలవాడ గ్రామంలో -స్వచ్ఛభారత్ కార్యక్రమం




**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు ) :** నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గ్రామ నాయకులు పెద్ద బాబు మరియు నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో.రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు....భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా నిర్వహించిన సేవా పక్షం కార్యక్రమానికి ఈరోజు అనగా శుక్రవారం నాడు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షు లు వేముల నరేందర్ రావు గారు పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా ముఖ్య అతిథి వేముల నరేందర్ రావు గారు మట్టాడుచూ.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో అంబేద్కర్ చౌరస్తా బస్టాండ్ దగ్గర స్వఛ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అక్కడ పరిసరాల్లో ఉన్న చెట్లను తొలగించి చెత్తను తీసి బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రంగా చేయడంబి బిజరిగింది. మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. భారతదేశం అనేక రంగాల్లో అదుతే ప్రగతి సాధిస్తుందని మోడీ గారి ముందుచూపు వల్ల ప్రగతి పథంలో దూసుకెళ్తుంది అని తెలియజేయడం జరిగింది. సేవా పక్షం కార్యక్రమం భాగంగా 17 తేది రోజు రక్త దాన శిబిరం తేదీ18 నాడు , మహిళా సోదరీమణుల ఆధ్వర్యంలో చిత్రలేఖన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 19 తేది రోజు స్వఛ్ఛభారత్ మరియు చిత్రలేఖన మరియు అనేక కార్యక్రమాలు ఇలా 02-10-2025 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ గారు, రాష్ట్ర నాయకులు సుబ్బారెడ్డి గారు సుధాకర్ రెడ్డి గారు, రాష్ట్ర ఓబీసీ మోర్చ మల్లెకేడి లక్ష్మణ్ గారు జిల్లా కోశాధికారి రాజా రామేశ్వర్ గారు ఎలిమ రాము గారు,శ్రీకాంత్ శర్మ గారు,మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, బొట్టు శీను, గుడ్లనర్వ వెంకటయ్య గారు,బాలరాజ్, సూరిబాబు,నరేష్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ పథకం..

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ, సెప్టెంబర్, 19, పల్లె వెలుగు దినపత్రిక:** నిరుపేదల వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలంలోని పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తాండ కు చెందిన జర్పుల. వసంత కు రూ. 22,500/, స్వప్న కు 12,500/, భవాని కి 15,000/ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బ తండా శీను నాయక్, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలు వస్తే చాలు, దండుకోవడమేనా?..

### ఆర్టీసీ ఛార్జీలపై హరీశ్‌రావు ఫైర్..



**సెప్టెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:** దసరా సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయబోతున్నట్లు ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదిగా కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు చేశారు.' పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమవుతుండటం సిగ్గుచేటు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్ గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి?..అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుపై సమీక్ష

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు ) :** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశంలో అధికారులపై అసంత ృప్తిమండలాల వారీగా ఎంపీడీవోలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏఈలు, ఏపీఓలతో పురోగతి సమీక్షఇళ్ల నిర్మాణం ఆలస్యమవుతున్న చోట్ల కొత్త లబ్ధిదారులను గుర్తించాలిఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్ధిదారులకు సమాచారం చేరేలా చర్యలులబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా సెర్ప్, మెప్మా ద్వారా రుణాల మంజూరు సూచనడబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలుపనులను నిర్లక్ష్యం చేయడం, సమయానికి నివేదికలు ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఆగ్రహంప్రజలకు ప్రయోజనం చేకూరే పథకాలు ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి సమీక్ష సమావేశంలో పీడి హౌసింగ్ సంగప్ప, పీడి డిఆర్డిఎ చిన్న ఓబులేసు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గం.మాజీ మంత్రి

**సెప్టెంబర్ 19, పల్లె వెలుగు దినపత్రిక:** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గం.మాజీ మంత్రి.దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.లంబాడీలకు మా పూర్తి మద్దతు ఉంటుంది.జడ్చర్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో షెడ్యూల్డ్ తెగల జాబితా నుండి లంబాడీ,బంజారా సుగలి వర్గాలను తొలగించే కుట్రకు నిరసనగా చేపట్టిన నిరహార దీక్షకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరై సంపూర? మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని తెలిపారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గమని.దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తునామన్నారు.లంబాడీ సోదరులు రిజర్వేషన్లతో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రిజర్వేషన్ల పెంపు,తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం, ప్రతి తండాకు మంచినీటి సౌకర్యంతో సహా అనేక కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు.జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరుపున లంబాడీలు చేపట్టే అన్ని కార్యక్రమాలకు మద్దతు ఉంటుందన్నారు.



## విద్యా సమస్యలపై పోరాటానికి పి. డి .ఎస్. యు విద్యార్థి సంఘంలో చేరండి



**వెల్దండ సెప్టెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలో గల మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంలో చేరాలని సంతోష్ కోరారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల మే చదువుతూ పోరాడాలి చదువుకై పోరాడాలి అని పిలుపునిచ్చారు. విద్యార్థులు పి .డి. ఎస్ .యు విద్యార్థి సంఘంలో సభ్యత్వం తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు బండ్ల రమేష్, కొమ్ము మధు, పకాడి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు బ్యాడ్‌న్యూస్.. ఈ సారి బతుకమ్మ కానుక లేనట్లే..! అర్హులు వీరే..

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు) : బతుకమ్మ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు దసరా కానుకగా చీరలు పంపిణీ చేయనుంది. అయితే ఈసారి రేషన్ కార్డు ఉన్న మహిళలకు పంపిణీ చేయకుండా.. కేవలం మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ఒక్కో సభ్యురాలికి రెండేసి చీరలు ఇవ్వనున్నట్టు అధికారికంగా ప్రకటించబడింది. ఒక్కో చీర రూ.800 ఉండగా.. రెండేసి చీరలు కావునా రూ.1600 వరకు మహిళలకు కానుకగా ఇవ్వనుంది ప్రభుత్వం. గత ఏడాది రేషన్ కార్డు ఉన్న మహిళలు కూడా ఈ కానుక పొందగా.. ఈసారి మాత్రం వారిని పక్కన పెట్టడం చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా పల్లెటూర్లలో, పట్టణాల వార్డులలో అనేక మహిళలు రేషన్ కార్డు ఆధారంగా గతంలో చీరలు పొందారు. ఆ చీరలు నాసిరకంగా ఉన్నప్పటికీ.. చాలా మంది తీసుకున్నారు. ఇప్పుడు మాత్రం తమను పక్కనపెట్టడం అన్యాయమని మహిళలు ఆరోపిస్తున్నారు. మహిళా సంఘాల జాబితాలో లేని గ ృహిణులు, పేద కుటుంబాల వారు ప్రభుత్వాన్ని తమకూ చీరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. “మేము కూడా పేదవారమే, రేషన్ కార్డు ఆధారంగా ఎన్నో సౌకర్యాలు ఇస్తున్నారు. అయితే బతుకమ్మ చీరల్లో మాకు తేడా ఎందుకు?” అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం మాత్రం ‘ఇందిరా మహిళా శక్తి’ పేరుతో మహిళా సంఘాలకే పంపిణీ చేయాలని నిర?యం తీసుకుంది. సిరిసిల్లలో తయారయిన చీరలు ఇప్పటికే జిల్లాలకు చేరుకున్నాయి. ఇప్పటికే కొన్ని ఏరియాల్లో పంపిణీ కూడా స్టార్ట్ అయింది. ఉమ్మడి నల్గొండ జిల్లా విషయానికి వస్తే.. యాదాద్రి, సూర్యాపేట వంటి జిల్లాల్లోని గోదాముల్లో నిల్వ ఉంచి.. అక్కడి నుంచి మున్సిపాలిటీలు, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. కామారెడ్డి పట్టణంలో ప్రత్యేక ద ృశ్యం కనిపించింది. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ట్రాన్స్ జెండర్ సమాజానికి కానుకలు అందించారు టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 20 మంది ట్రాన్స్ జెండర్లకు చీరలు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పండుగలో అందరినీ సమానంగా గుర్తించడం, వారికి గౌరవం ఇవ్వడం మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వేడుక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో




జరిగింది. పండగ సంబరాల్లో భాగమయ్యే అవకాశం ఇచ్చినందుకు ఆనందం వ్యక్తం చేసిన ట్రాన్స్ జెండర్లు, ఈ సహకారం తమకు నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగించిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పంపరిలతా శ్రీనివాస్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, తాటి లావణ్య ప్రసాద్, మామిడ్ల రమేష్, రంగా రమేష్ గౌడ్, బల్ల శ్రీనివాస్, కిరణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం సెప్టెంబర్ 26న



నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు ) : ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశంవిద్యార్థుల చదువుల ప్రగతి, కళాశాలల అభివ ృద్ధి తల్లిదండ్రులకు వివరాలు%చీజుజు, జీజుజు, జూూ% ఉచిత కోచింగ్ %--% ఫిజిక్స్ వాల ద్వారా అందుబాటులోప్రజ్వల ఫౌండేషన్ ద్వారా విద్యార్థి రక్షణ, సైబర్ రక్షణ, టీచర్ ట్రైనింగ్ కార్యక్రమాలుమానసిక నిపుణుల ద్వారా కౌన్సెలింగ్, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలుకళాశాలల శుభ్రత, టాయిలెట్ క్లీనింగ్, మొక్కల సంరక్షణకు ప్రత్యేక నిధుల కేటాయింపుఆటల పరికరాలకు రూ.10,000 %--% మైనర్ రిపేర్లకు ప్రత్యేక నిధులుఅగ్నిమాపక పరికరాలకు నిధులు, సీసీటీవీ రిపేర్లకు రూ.12,000 కేటాయింపు ప్రయోగశాల అభివ ృద్ధికి రూ.25,000 విడుదల %--% నోడల్ అధికారి వెంకటరమణ

# సేవా పక్షవాడ మోదీ గారి జన్మదినం సందర్భంగా



నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు ) : ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని, మానూరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందరరేగా పరిసరాలను శుభ్రపరిచి, శుభ్రత బాధ్యత సమాజ సేవ అనే సందేశాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ పోతుగంటి , ఓ బి సి మోర్చా నాయకులు సంజయ్ ధన్వాలే , జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి , అలాగే బిజెపి డివిజన్ నాయకులు మరియు వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.శుభ్రత కార్యక్రమంలో సహకరించిన ఈహెచ్ఎంసి శ్రామికులను ప్రత్యేకంగా సన్మానించి గౌరవించాం. మనమందరం కలసి ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం స్వఛ్ భారత్ %--% ఆరోగ్య భారత్ సాధనలో ముందడుగు వేద్దాం అన్నారు



# రాష్ట్ర ప్రజల పూర్తి ఆరోగ్య భద్రత నాది శ్రీహరిష, సమాధానం కుటుంబాలకి కేవలం 1గంటలో సుమారు రూ:1.10.లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్. ఓ. సీ. పత్రాలు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**పేద ప్రజల నాణ్యమైన వైద్యం కోసం ప్రభుత్వం రూ, వేల కోట్లు మంజూరు**

**పేద ప్రజల మెరుగైన వైద్యానికి గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గ ృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు నియోజకవర్గంలో మెరుగైన వైద్యం కోసరం ఆర్థిక భరోసా**

**సుమారు.రూ.1.10లక్షల, ఎల్. ఓ. సీ పత్రాలు అందజేసిన మంత్రి**

నూజివీడు:చీఫ్ బ్యూరో సెప్టెంబరు:19 పల్లె వెలుగు పేదల నాణ్యమైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని,డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గ ృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ముసునూరుమండలంలో కాట్రెనిపాడు గ్రామానికి చెందిన జి, సమాధానం కుటుంబానికి రూ.50వేలు ఎల్. ఓ. సీ. పత్రాన్ని బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రిబాధిత కుటుంబ సభ్యులు తాము ఆర్థిక ఇబ్బందులు వలన మెరుగైన వైద్యం చేయించుకోలేక బాధపడుతున్నామని, ఏలిన వారు అర్థకంగా ఆదుకోవాలని మంత్రిని కోరగా తక్షణమే స్పందించి, సుమారు, రూ.50 వేలుఎల్. ఓ. సీ. పత్రాన్ని అందజేసారు మరియు నూజివీడు పట్టణానికి చెందిన శ్రీహరీష కుటుంబానికి రూ.60వేల ఎల్. ఓ. సి. పత్రాన్ని అందజేసినమంత్రివర్యులు గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు.రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని క ృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి






**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ.**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 ( పల్లె వెలుగు ) ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందరరేగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధ ృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర? అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపర్ఇండెంట్ సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల డైలీ వర్కర్లు సమ్మె బాట - బడి పిల్లలు ఇంటి బాట

**డైలీ వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 19( పల్లె వెలుగు) : గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టల్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ మరియు కాంటినింజెంట్ వర్కర్ల న్యాయమైన సమస్యలను డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి. డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రం గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో కడ్తాల్, ఆమనగల్, మైసిగండి తదితర ప్రాంతాలకు చెందిన ఆశ్రమ పాఠశాలల డైలీ వర్కర్ల సమ్మె కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎనిమిది రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమైనందునే విధిలేక సిబ్బంది సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆయా పాఠశాలలలో పనిచేస్తున్న వర్కర్లకు 13,800/- వచ్చే జీతాన్ని ఈ ప్రభుత్వం 11,700/- కు తగ్గించడం ఎంతవరకు సమంజసం అని అడిగారు. ప్రభుత్వం జీవో నెంబర్ 64 వెంటనే ఉపసంహరించుకొని, ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే జీతభత్యాలు అందించాలని డిమాండ్ చేశారు. సుమారు పది నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వర్కర్ల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని, వెంటనే పెండింగులో ఉన్న పది నెలల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పందన లేనందున సమ్మెలో మార్పు లేకపోవడంతో విద్యార్థులు చేసేది లేక ఇంటి బాట పట్టడంతో, విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఉద్యమం మరింత తీవ్రతరంగా రూపుదిద్దుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామక ృష?, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, బీసీ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, మాజీ గ్రామ రైతు కోఆర్డినేటర్ నర్సింహ్మా,బీఆర్ఎస్ నాయకులు గూద రాములు, సిద్దిగారి దాసు,అమ ృతం పాండు,గుడెపు మహేష్,శేఖర్, సురేష్,మహిళా వర్కర్లు సైదమ్మ, సంతోష,అలివేలు,పద్మ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పైన భ్రమలు కోల్పోతున్న కార్మికులు,

**- ఎన్నికల హామీల అమలు పై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు. ఏఐటియుసి**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 ( పల్లె వెలుగు ములుగు జిల్లా సమితి సమావేశము విశ్రాంత ఉద్యోగుల భవణము లో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ ఎన్నికల సందరరేగా ఎన్నో హామీలు భ్రమలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు రూ 10 వేల వేతనాల విషయం అల్పాహారం పెండింగ్ బిల్లుల విషయం, రెండవ ఏ ఎన్ యం లను రెగ్యులరైజ్జె విషయంలో, హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలనే విషయంపై,భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ప్రైవేటు పరం చేయకుండా ఉండే విషయంలో అలాగే అంగన్వాడీ, టీచర్లు మరియు ఆయాల విషయం లో, పాఠశాలలో స్కావెంజర్స్ వేతనాల విషయం లో ఏరియా వైద్యశాలలో, జిల్లా వైద్య శాలల్లో శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల ఇంకా అనేక కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు




చేయడం విపలమైనందున వెంటనే స్పందించి వారి సమస్యలు, హక్కులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేదంటే కార్మికుల పోరాట శక్తి చూడవలసి ఉంటుంది అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు,ఏ ఐ యస్ ఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, ఉపాధ్యక్షులు పోలం కొండయ్య,సామల రమ, కార్యదర్శులు పోరెడ్డి ప్రమీల,కొక్కుల రాజేందర్, ఏఐటియుసి ,ములుగు ,వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి ,ఏటూరునాగారం , మంగపేట, వెంకటాపురం మండలాల కార్యదర్శులు మాతంగి శ్యాంసుందర్,గుంజె శ్రీనివాస్, గుర్రం రమేష్,బోడ రమేష్, గడ్డంభారతి,కుడుముల సమ్మక్క, బిక్షపతి ,వడిసారయ్య,హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి సమ్మయ్య, మంకిడి క్రిష? సమావేశంలో పాల్గొన్నారు

# బాలాజీ సింగ్ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సి ఓ ఓ పరామర్శ

కల్వకుర్తి సెప్టెంబర్ 19 పల్లె వెలుగు దినపత్రిక: కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని బాలాజీ సింగ్ నివాసంలో ఇటీవల మరణించిన టి పి సి సి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ తండ్రి ఠాకూర్ రతన్ సింగ్ (రిటైర్డ్ టీచర్) లో చిత్రపటానికి టాస్క్ సి ఓ ఓ, ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేరంగుల శివ, శేఖర్ గౌడ్, నరేందర్ గౌడ్, సభావాత్ రమేష్ నాయక్, లోడిగ కొండల్ యాదవ్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని ఉల్లి రైతులకు శుభవార్త

## హెక్టారుకు 50 వేలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర?యం ఉల్లి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతిచీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 19 పల్లె వెలుగు రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సీఎం చంద్రబాబు కీలక నిర?యం తీసుకున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద మీడియా తో మాట్లాడుతూ ఉల్లి పంట పండించిన రైతులకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబు నిర?యం తీసుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర?యంతో ప్రభుత్వంపై సుమారు రూ.100 కోట్లు అదనపు భారం పడనుందని అన్నారు. కర్నూలు ఖరీఫ్ సీజన్ లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేసారని, 24, 218 మంది రైతులు లబ్ధిపొందుతున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ చర్యకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు. పంటకు ధర పలికినప్పుడే ఉల్లిని విక్రయించాలని రైతులకు మంత్రి సూచించారు. మార్కెట్లో సమయానుసారం ధరలు లభించే వరకు రైతులు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆర్థిక సాయం రైతులకి తక్షణ ఉపశమనం లభిస్తుందన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని, 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించామని తెలిపారు. జగన్ హయాంలో 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, కేవలం 250 మంది రైతుల దగ్గర 75 లక్షలు ఇచ్చి ఉల్లిని కొని రైతులని నిండా ముంచారని మండిపడ్డారు. రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి తమ ప్రభుత్వానికి ప్రాధాన్యతమని ఆయన అన్నారు. రైతుల శ్రమకు గౌరవం కల్పించేందుకు, వారికి న్యాయమైన ధరలు లభించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పించే విధంగా పంటలకు కొనుగోలు ధరలు తగ్గితే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలబడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన



నిలిచి, వారిని ఆర్థికంగా బలపరిచే విధంగా పలు సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తోందని అన్నారు. కేవలం మాటలకే పరిమితమైపోయిన గత ప్రభుత్వం మాదిరి కాకుండా, మా ప్రభుత్వం రైతులకు సాక్షాత్కారమైన లాభాలను అందజేస్తుందని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా మరింత బలమైన విధానాలతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19( పల్లె వెలుగు ) సెప్టెంబర్ నెల 22 వ తేది నుండి 28 తేది వరకు జిల్లా లో జరిగే ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్ నుండి విద్యాశాఖ మరియు సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని మాడల్ స్కూల్ బండారుపల్లి లో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతి కి సంబంధించి సెంటర్ నందు 60 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి సెంటర్ నందు 106 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు . పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, పోలీసు శాఖ నుండి ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, తపాలా శాఖ నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోను- అభయ్ ప్రకటనపై మావోయిస్ట్ పార్టీ కౌంటర్



## మావోయిస్ట్ పార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 ( పల్లె వెలుగు మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోను అలియాస్ అభయ్ అలియాస్ మల్లోజుల వేణుగోపాల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఆ పార్టీ తోసిపుచ్చింది. ఆయుధాలు వదిలేస్తామని, తాత్కలిక సాయుధ పోరాట విరమణ పేరుతో సోను చేసిన ప్రకటన ఆయన వ్యక్తిగత అభిప్రాయమే తప్ప, పార్టీ నిర?యం కాదని పేర్కొంది. ఈమేరకు మావోయిస్ట్ పార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ పత్రికా ప్రకటన శుక్రవారం సోషల్ మీడియా వేదికగా విడుదలైంది. విప్లవోద్యమంపై ఎడాపెడా నిర్బంధం, దాడులు, సడలింపులు లేని యుద్ధం జరుగుతున్న పరిస్థితుల్లో నెలరోజుల సమయం కావాలంటూ సోను చేసిన ప్రకటన అనాలోచిత చర్యగా జగన్ వ్యాఖ్యానించారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడైన సోనూ సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని, ఎక్కడెక్కడో సుదీరంగా ఉన్న పార్టీ నాయకులతో, కార్యకర్తలతో అభిప్రాయాలు తెలుసుకోవడానికి నెల రోజుల వ్యవధి కావాలని, వారి అభిప్రాయాలు తెలపాలని, ఈమెయిల్ అడ్రస్ కు పంపాలని కోరుతూ చేసిన ప్రకటన ఏ పద్ధతిగా పేర్కొనాలో అర్థం కావడం లేదని జగన్ అన్నారు.సోను తన అభిప్రాయాన్ని పార్టీ ఛానల్ లో పంపించి ఉంటే అతని ప్రశ్నలకు జవాబులు దొరికేవని, అది చేయకపోవగా ఈ విధంగా కీలక విషయాన్ని బహిరంగంగా ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుతుందని ఆయన అన్నారు.



సోను అనుసరించిన పద్ధతి ఉద్యమానికి ఉపకరించకపోగా, నష్టం చేస్తుందన్నారు. పార్టీ ఎదుర్కొంటున్న ప్రస్తుత స్థితిపై అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, ఈ సమస్యకు ఇప్పుడే పరిష్కారం దొరకకపోవచ్చన్నారు. పొలిట్ బ్యూరో 2024లో విడుదల చేసిన సర్క్యులర్ ను అమలు పర్చడమే తక్షణ కర్తవ్యమన్నారు. సోను చేసిన ప్రకటన పార్టీపరంగా అధికారికం కాదని, విప్లవ శిబిరం, మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు దీన్ని ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని, గందరగోళపడాల్సిన అవసరం లేదని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేసిన మంత్రి సవిత .



అనంతపురం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 19 పల్లె వెలుగు పెనుకొండ మండలం ఆడదాకులపల్లి గ్రామానికి చెందిన రవీంద్రనాయక్, లతాబాయిల ఇద్దరు కుమారులు సరస్వతీ పుత్రులే.. రవీంద్రనా యక్ లారీ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పెద్ద కుమారుడు డేనియల్ నాయక్ ఇప్పటికే వైద్య విద్యను దాతల సహాయం పొంది విద్యనభ్యసిస్తున్నాడు. ఇప్పుడు రెండో కుమారుడు సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు.. కళాశాల ఫీజు చెల్లిం చినా వసతి ఖర్చులు చెల్లించలేని స్థితిలో తల్లిదండ్రులు ఉన్నారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితలి ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి 30,000 ఆర్థిక సహాయం అందచేసారు. ఈ సందరరేగా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు వారి తల్లిదండ్రులకు ట్రస్ట్ డైరెక్టర్ లు ,నాయకులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేశారు... కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్యా , సీనియర్ టిడిపి నాయకులు నారాయణ స్వామి, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ కన్వీనర్ ప్రసాద్, కుపేంద్ర ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగార్జున డైరెక్టర్లు, నీరు గంటి చంద్రశేఖర్,రామాంజనేయులు, బాబుల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

# వైసీపీ నిరసనకు విద్యార్థులు



మార్కాపురం మండలం రాయవరం గ్రామ పరిధిలోని మెడికల్ కళాశాల వద్ద వైసీపీ శుక్రవారం నిర్వహించిన చలో మెడికల్ కళాశాల కార్యక్రమానికి కాలేజీ విద్యార్థులను తరలించారు. 30 యాక్ట్ అమలులో ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నా వైసీపీ నేతలు పట్టించుకోకుండా మెడికల్ కళాశాల ప్రాంగణంలోకి దూసుకెళ్లారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కళాశాల నిర్మాణంలో జాప్యం జరిగినా తమకేమీ తెలియదన్నట్లుగా ఆందోళనకు నాయకత్వం వహించిన నేతలు మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి జనసమీకరణకు నాయకులు ప్రయత్నించి విఫలమయ్యారు. పోలీసులు వారిస్తున్నా పట్టించుకోకుండా కొందరు కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించి నిర్మాణంలో ఉన్న కాలేజీ భవనంపైకి ఎక్కి వైసీపీ జెండాలను ఊపుతూ వాటిని అక్కడ కట్టారు. మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలని, పీపీపీ పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పశ్చిమప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అంది చడం కోసం మెడికల్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ పీపీపీ పేరుతో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, కుందురు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు పాల్గొన్నారు.

# తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో విచారణకి హాజరైన భూమన

వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి శుక్రవారం తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. కొద్ది రోజుల క్రితం అలిపిరి సమీపంలో విష?మూర్తి విగ్రహం పడి ఉండటంపై ఆయన ప్రభుత్వాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను విమర్శిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. అయితే, ప్రభుత్వం అది శనీశ్వరుడి విగ్రహం ఫ్యాక్ట్ చెక్ ద్వారా స్పష్టం చేశారు. టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి కూడా అది శనీశ్వరుడి విగ్రహమేనని అన్నారు. ఈ నేపథ్యంలో భూమనపై కేసు నమోదు కాగా, ఆయనకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేసు విషయంలో పోలీసులు ఆయన్ను విచారణకు పిలిచారు. భూమన కరుణాకర్ రెడ్డి విచారణకు హాజరైన సందరరేగా పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆయనకు మద్దతుగా వెళ్లేందుకు ప్రయత్నించిన తిరుపతి ఎంపీ గురుమూర్తిని పోలీసులు అడ్డుకున్నారు. ఆయనను పోలీస్ స్టేషన్‌లోకి అనుమతించేందుకు నిరాకరించారు. అదేవిధంగా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. స్టేషన్‌కు వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎవరినీ అనుమతించకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అలిపిరి వద్ద విగ్రహం లభించిన అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకువచ్చినందుకే కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తోంది. హిందూ ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడినందుకు తప్పుడు కేసు బనాయించి, ఇలా విచారణ పేరుతో వేధిస్తున్నారని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.

## వయనాడ్‌లో అరటిపండ్లతో ప్రియాంక గాంధీ తులాభారం

కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె ముక్కం మనస్సెరీలోని శ్రీ కున్నత్ మహావిష? ఆలయాన్ని సందర్శించి, అరటిపండ్లతో తులాభారం వేయించుకున్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రియాంకకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా వాయనాడ్ చేరుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.వారం రోజులుగా తన లోక్‌సభ నియోజకవర్గంలో పర్యటిస్తున్న ప్రియాంక గాంధీ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతున్నారు. సెప్టెంబర్ 12న ప్రారంభమైన ఈ పర్యటనలో భాగంగా ఆమె వివిధ సామాజిక, మత, వర్గాల నాయకులను వారి ఇళ్ల వద్దే కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా యువత, మహిళలతో ప్రత్యేకంగా సమావేశమవుతూ విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై చర్చిస్తున్నారు.ఆలయంలో తులాభారం అనంతరం, కొత్తగా నిర్మించిన ఆలయ రథాన్ని ప్రియాంక గాంధీ పరిశీలించారు. దాని నిర్మాణంలో పాలుపంచుకున్న శిల్పుల నైపుణ్యాన్ని అభినందించారు. ప్రియాంక ఆలయ సందర్శన సాంస్కృతిక సామరస్యాన్ని, ప్రజలతో ఆమెకున్న భావోద్వేగ బంధాన్ని తెలియజేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మరోవైపు, శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో సోనియా, రాహుల్ కరిపూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వయనాడ్ చేరుకున్నారు. రాబోయే రోజుల్లో పంచాయతీ, బ్లాక్ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్న ప్రియాంక, స్థానిక సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.




# అంతర్జాతీయ పోలీసింగ్‌లో భారత్‌కు కీలక పదవి.. ఇంటర్‌పోల్ కమిటీలో చోటు

అంతర్జాతీయ పోలీసింగ్ రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. ప్రతిష్టాత్మక ఇంటర్‌పోల్ ఆసియా కమిటీలో సభ్యదేశంగా ఎన్నికైంది. సింగపూర్‌లో శుక్రవారం జరిగిన 25వ ఆసియా ప్రాంతీయ సదస్సులో ఈ ఎన్నిక జరిగింది. పలు దఫాలుగా జరిగిన ఓటింగ్ ప్రక్రియలో భారత్ ఘన విజయం సాధించిందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ విజయంతో ఆసియా ప్రాంతంలో నేరాల నియంత్రణ, పోలీస్ సహకారంలో భారత్ పాత్ర మరింతగా పెరగనుంది. ముఖ్యంగా వ్యవస్థీకృత నేరాలు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవడంలో సభ్యదేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ఈ సభ్యత్వం దోహదపడుతుంది. ఆసియా ప్రాంతంలోని వ్యూహాత్మక భద్రతా అంశాలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఈ కమిటీ మార్గనిర్దేశం చేస్తుంది.

# తెలంగాణలో సీఎం రిలీఫ్ ఫండ్ కుంభకోణం: మరో ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

## నిందితుల్లో ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలిపిన పోలీసులు
## రూ. 8.71 లక్షల నిధులను స్వాహా చేసినట్లు నిర్ధారణ
## నకిలీ లబ్ధిదారులుగా చెక్కులను తమ ఖాతాల్లో వేసుకున్న వైనం
## పరారీలో మరికొందరు నిందితులు, కొనసాగుతున్న దర్యాప్తు

తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిధుల దుర్వినియోగం కేసులో తాజాగా మరో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు శుక్రవారం వెల్లడించారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. నిందితులందరూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందినవారని పోలీసులు తెలిపారు.జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, పొట్ల రవి (46), జనగామ నాగరాజు (40), మటేటి భాస్కర్ (33), ధర్మారం రాజు (50), కంపిలి సంతోష్ (35), చిట్యాల లక్ష్మి (65), అసెంపెల్లి లక్ష్మి అనే ఏడుగురిని అరెస్ట్ చేశారు. వీరంతా కలిసి సుమారు రూ. 8.71 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులను స్వాహా చేసినట్లు తేలింది. నకిలీ లబ్ధిదారులుగా అవతారమెత్తి, అర్హులైన వారి పేర్లతో మంజూరైన చెక్కులను తమ సొంత బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకుని నిధులను డ్రా చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిధుల దుర్వినియోగం కేసులో జులైలో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత, గత ప్రభుత్వంలోని ఒక మంత్రి కార్యాలయంలో పనిచేసిన జోగుల నరేశ్ కుమార్ అనే వ్యక్తి పంపిణీ చేయని 230 సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకెళ్లాడు. లబ్ధిదారులు సంప్రదించని చెక్కులను గుర్తించి, వారి పేర్లతో నకిలీ బ్యాంకు ఖాతాలు సృష్టించి నిధులను కాజేశారు. తాజాగా అరెస్టయిన ఏడుగురు కూడా ఈ కుట్రలో భాగస్వాములేనని పోలీసులు పేర్కొన్నారు. నిందితులపై ఐపీసీ సెక్షన్లు 409, 417, 419, 467, 120(%బీ%)లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 66(%జ%) కింద కేసులు నమోదు చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు వివరించారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.

# తెలంగాణలో పవన్ కల్యాణ్ 'ఓజీ' స్పెషల్ షోకు ప్రభుత్వం అనుమతి.. టికెట్ రేటు ఎంతంటే?

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమాకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర?యం తీసుకుంది. సినిమా విడుదల రోజుకు ఒకరోజు ముందు ప్రత్యేక ప్రదర్శనలకు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com